

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం, 24 జనవరి 2026

పేజీలు 20


## భవిష్యత్తులో నారా లోకేషే మన నాయకుడు



- రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి చరిత్ర సృష్టించిన నారా లోకేష్
- ఏప్రిల్ 20న ప్రతి కార్యకర్త ఇంటిపై జెండా ఎగరేద్దాం
- రూ.20కోట్లతో టమోటా కోల్డ్ స్టోరేజ్ త్వరలో రాబోతుంది
- భారీ కేక్ కట్ చేసి, నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అశేష జనం మధ్య నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి తనయుడు, యువ గళం పాదయాత్రతో రాష్ట్ర యువకులను తెలుగుదేశం వైపు ఆకర్షింప చేసిన నారా లోకేష్ ఏ, భవిష్యత్తులో మన నాయకుడని ఎమ్మెల్యే సురేంద్రబాబు



పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు భారీ కేక్ కట్ చేసి, నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో








## నేడు మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని 21వ వర్ధంతి..

**రామగిరి మేజర్ న్యూస్:** నేడు మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని 21వ వర్ధంతి. ఈ సందర్భంగా రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామానికి పరిటాల అభిమానులు భారీగా తరలి రానున్నారు ఈ నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు ట్రాఫిక్ కి ఎక్కడ అంతరాయం కలగకుండా పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. తమ అభిమాన నాయకుడికి నివాళులర్పించడానికి అభిమానులు భారీగా రానున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. పరిటాల రవీంద్ర ఘాటును బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరించారు. ప్రత్యేక వర్ధంతికి అన్నదానం చేయడం ఆనవాయితీ వేలాది మందికి జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాట్లను స్వయంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. రామగిరి మండలం మొత్తం తమ అభిమాన నాయకుడి పరిటాల రవీంద్ర ఫ్లెక్సీలతో శోభాయానంగా పసుపుమయమయింది.




## భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: డి హీరేహాళ్ శాఖ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ జి.రాజేష్ హైస్కూల్, డి హీరేహాళ్ మరియు హైస్కూల్ సిద్దాపురం నందు సామజిక సేవా కార్యక్రమం చేయడం జరిగినది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 700 మందికి పైగా డి హీరేహాళ్ మండలం లోని విద్యార్తినులకు సానిటరీ నాపకిన్స్ పంపిణీ చేయడం జరిగినది. మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు ఈఫ్ ఇండియా బ్యాంకు సేవలు మాత్రమే కాకుండా ఇలాంటి సమాజ హిత కార్యక్రమమలు ఎన్నో చేస్తున్నదని వివరించారు.ఉపాధ్యారాలు విజయభారతి మరియు అమరవాని మాట్లాడుతూ విద్యార్థినులకు కిట్ల ఉపయోగాలు తెలియజేసారు. హెచ్ఎం అబ్దుల్ మునాఫ్ మరియు గౌరీ శంకర్ మాట్లాడుతూ బ్యాంకు సేవలు చాలా ఉపాయుక్తంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది ఎర్రిస్వామి రెడ్డి,శ్రీనివాసులు,అశోక్, నాగరాజు, సహా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమాజ సేవ



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు రవాణా సంస్థ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గుత్తి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొని వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహన డ్రైవర్?కు ఒక గులాబీ పువ్వును అందజేస్తూ సీటు బెల్ట్ వినియోగం, ఓవర్ స్పీడ్ ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ దుష్ప్రభావాలు, రోడ్డు సిగ్నల్స్ పాటించాల్సిన అవసరం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజబాబు,మనోహర్ రెడ్డి, ఏ ఎంవీఐ లహరి మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ, చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతపై బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గేట్స్ కరెస్పాండెంట్ పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీమతి శ్రీవాణి, ఎండి రఘునాథ రెడ్డి, ఏవో ఇంతియాజ్ బాషా, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సాయినాథ్ రెడ్డితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయండి

### విద్యుత్ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే కాలవ

### మూడు సబ్ స్టేషన్ల మంజూరుకు మంత్రి గ్రీన్ సిగ్నల్



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గంలోని విద్యుత్ వినియోగదారులు నిరంతరం లో ఓల్టేజీ సమస్యతో సమస్యలు ఎదుర్కొంటున్నారు కావున అదనంగా 7 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. అందుకు ఆయన సానుకూలం గా స్పందిస్తూ ప్రస్తుతం విడతల వారిగా మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే గతంలో తాను చేసిన విన్నపం మేరకు నియోజకవర్గానికి 600 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేశారని, దాంతో రైతులకు చాలా ప్రయోజనం చేకూరిందని, ప్రస్తుతం మరో ఆరు ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని కోరగా దశలవారిగా 600 ట్రాన్స్ ఫార్మర్లు కెటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఎస్వీ కళాశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో సంస్కృత శాఖ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చక్రధర్ రెడ్డి హాజరై సరస్వతి మాత చిత్రం పటానికి పుష్పమాలను సమర్పించి , దీప ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు.మాఘశుద్ధ పంచమి నాడు వసంత పంచమి ప్రారంభమవుతుందన్నారు. వసంత రుతువు రాకను భారతదేశమంతటా వసంత పంచమి పండుగగా జరుపుకుంటారు.తూర్పు భారతదేశంలో దీనిని సరస్వతి పూజగా జరుపుకుంటారు. జ్ఞానానికి,అధి దేవత సరస్వతి.ఆమే జ్ఞానస్వరూణి అన్నారు. తరువాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి ప్రసాద్ మాట్లాడుతూ వసంత పంచమి నామాన్ని బట్టి దీన్ని ఋుతు సంబంధమైన పర్వదినంగా భావిస్తారన్నారు. అనంతరం



సంస్కృత శాఖాధి పతి డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ, సరస్వతి శబ్దానికి ప్రవాహం అనే అర్థం కూడా ఉంది.ప్రవాహం చైతన్యానికి ప్రతీక.జలం జీవశక్తి కి సంకేతం.నీరు సకల జీవరాశికి శక్తిని అందిస్తుంది. శ్రీ అంటే సంపద జ్ఞానసంపత్ప్రద అయిన సరస్వతిని ఈ రోజు పూజించడం విశేషఫలప్రదమని చెబుతారు. అందుకే ఈ పర్వదినానికి శ్రీ పంచమి అనికూడా పేరుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాసులు తెలుగు శాఖాద్యక్షులు డాక్టర్ ఈ.మురళీ ధర్ ,ఏ ఓ. శ్రీనాథ్ ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాక బృందం పాల్గొన్నారు.





## భవిష్యత్తులో నారా లోకేషే మన నాయకుడు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రానికి విచ్చలవిడిగా పెట్టుబడులు తెచ్చి చరిత్ర సృష్టించిన ఘనత నారా లోకేష్ కి దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏప్రిల్ 20వ తేదీన సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా ప్రతి కార్యకర్త ఇంటిపై తెలుగుదేశం జెండా ఎగురవేసి, మన నిశ్శబ్దతతో జన్మదిన వేడుకలను చాటుకోవాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి రూ.20కోట్లతో టమోటో ప్రాసెసింగ్ యూనిట్ రాబోతుందని, ఇప్పటికే కుందుర్పి కళ్యాణదుర్గం రూరల్ లో రెండు కోళ్లు స్టోరేజ్ నిర్మాణం కానున్నాయని త్వరలో రైతులకు గిట్టుబాటు ధర, పంట ఉత్పత్తి అమ్ముకునేకి వీలుంటుంది అన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, సహాయ సహకారాలతో దేశాన్ని రాష్ట్రాన్ని, శాసించే గొప్ప నాయకుడుగా నారా లోకేష్ ఎదుగుతాడన్నారు. మొన్న జరిగిన బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి నారా లోకేష్ ముఖ్య కారకుడు అన్నారు. గత ప్రభుత్వంలో నారా లోకేష్ పై ఎన్ని అవమానాలు



పరిచిన వాటన్ని ఎదుర్కొని, పార్టీ అధికారం చేపట్టడానికి కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి, నిన్న మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాదు అని, లిక్కర్ స్కామ్ లో వైయస్ జగన్ కు సంబంధం ఉందని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపిన విషయం రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. టిడిపి అభ్యర్థిగా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి నేను వస్తే, ఒక్కొక్కరు ఒక్కోలా మాటలతో నాపై డేరా బాబా అని, ఇలా మాట్లాడారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నియోజకవర్గానికి 20 కిలోమీటర్ల దగ్గరలో మా స్వగ్రామం ఉందని, ఒక రైతు కుటుంబంలో వచ్చాను కాబట్టి పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు చేయడానికి ముందుంటున్నానన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బిటిపి కాలువ పనులు పూర్తి చేసి 114 చెరువులకు నీళ్లు ఇవ్వడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సహచరి ఎమ్మెల్యేల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. ప్రతి గవర్నమెంటు పాఠశాలలో విద్యార్థులకు వసతులు, విద్య, అందించడం నారా లోకేష్ చొరవతోనే అని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి మన అజెండాగా పనిచేయాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్, కుబేర్ యాదవ్, శర్మస్ వలి, మోరేపల్లి మల్లికార్జున, గోళ్ళ వెంకటేశులు, కన్వీనర్లు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగంగా చేపట్టాలి

### ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

### రీసర్వే పనులను పరిశీలన

గుత్తి, మేజర్ న్యూస్ : రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఊబిచర్ల గ్రామంలో రీసర్వే పథకం కింద చేపట్టిన రీసర్వే పనులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊబిచర్ల గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఊబిచర్లలో 4,966 ఎకరాల భూమి ఉండగా, పట్టా భూమి 2,730 ఎకరాలు ఉంది, మిగతాది ప్రభుత్వ భూమిగా ఉంది. ఇందులో భాగంగా రీసర్వే పనులను పరిశీలించి గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులు జారీ చేశారా అంటూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా చేయగా, నోటీసులు జారీ చేయడం జరిగిందని రైతులు తెలియజేశారు. ఇందులో భాగంగా పలువురి రైతుల పొజిషన్ తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో సర్వేనెంబర్ 56ను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లేవనెత్తిన సందేహాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పనులను సజావుగా నిర్వహించేందుకు రైతులంతా తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. గ్రామ సర్వేయర్లు సజావుగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో వెర్టిజేషన్, వ్యాలిడేషన్ ను ఏ విధంగా చేస్తున్నారో కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లనాయక్, తహసీల్దార్ పుణ్యవతి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ల టీం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుధ్యం అస్తవ్యస్తం

### పట్టించుకోని అధికార యంత్రాంగం

### మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు

### నూతన కాంట్రాక్టర్ చెప్పిందే వేదం





అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఆయా వార్డులు పూర్తిగా దుర్వాసన వెదజల్లుతున్న ఇక్కడి అధికార యంత్రాంగానికి మాత్రం కళ్ళు కూడా కనిపించకుండా పరిస్థితి దౌర్భాగ్యంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న ఇక్కడి అధికార యంత్రాంగానికి మాత్రం తమ మామూళ్ల మత్తు దిగి వ్యవహరించిన తీరు ఏమాత్రం కనిపించడం లేదు. ఇక్కడి అధికారులకు ప్రతినెల లక్షలకు లక్షలు మామూలు ఎరగా వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా వార్డులలో దుర్వాసన వస్తున్న కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇటీవల బాధ్యతలను చేపట్టిన నూతన కాంట్రాక్టర్కు వత్తాసు పలుకుతూ అతనికి అడుగులలో మడుగులు ఒత్తుతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉన్న ఇక్కడి అధికారులు పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో పరిస్థితి మరింత దౌర్భాగ్యంగా తయారైందని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు కనీస పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా విస్మరించారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది. దీంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న వారు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

# గుంతకల్లు రైల్వే డివిజన్ డీజిల్ షెడ్ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి..

**-రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు.**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లోని గుంతకల్లు,గుత్తి డీజిల్ షెడ్ లలో నెలకొన్న కార్మిక సమస్యల పరిష్కారానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చోడవరపు శంకర్రావు తెలిపారు.గుంతకల్లు,గుత్తి డీజిల్ షెడ్ బ్రాంచిలకు చెందిన కార్యదర్శులు కె.శివాజీ, రామాంజనేయులు రెడ్డిలు శుక్రవారం సికింద్రాబాద్ లోని మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో శంకర్రావును కలిసి గుంతకల్లు,గుత్తి డీజిల్ షెడ్ లలో పనిచేస్తున్న జూనియర్ ఇంజినీర్ ఎన్. నారాయణ స్వామికి సంబంధించిన సీనియారిటీ లిస్ట్ అమలు సమస్యా తోపాటు,పి.రవి రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ లపై జరుగుతున్న జాప్యాన్ని వారు ఆయనకు వివరించారు. ఎస్ఎస్ఈలు అభిజిత్,మనోజ్ సింగ్,నరేంద్ర,కేశవ్ ల బదిలీ ప్రక్రియలో జరుగుతున్న తీవ్రమైన ఆలస్యం గురించి ఆయన దృష్టికి



తీసుకెళ్లారు. వీరి కేసులు హెచ్ఆర్ఎంఎస్ మాడ్యూల్లో కనిపించకపోవడంపై కార్మికులు తీవ్ర ఆందోళన ఉన్నారన్నారు. సూపర్వైజరీ క్యాడర్ లో పదోన్నతులను వికేంద్రీకరించడం. పదోన్నతులపై ఆసక్తి కనబర్చని, డీబార్ అయిన వారిని తొలగించి అర్హులైన వారిని జూనియర్ ఇంజినీర్ పదోన్నతుల ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై, ఆర్టిజాన్ క్యాడర్ రీస్ట్రక్చరింగ్,గుత్తి హెల్త్ యూనిట్ లో పెషేంట్ల సంఖ్య అధికంగా ఉన్నందున అదనంగా నర్సింగ్ స్టాఫ్ నర్స్‌ను నియమించాలని, వారు జనరల్ సెక్రటరీ శంకర్రావును కోరారు. ఈ అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన కార్మికులకు న్యాయం చేకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు.

# నేడు ఎమ్మెల్యే,.ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మండలంలో పర్యటన

**పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొంటున్నారని మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి తెలిపారు.. కావున మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు మరియు మాజీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు బిఎల్ఎలు పాల్గొనలిని పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి కోరారు..

# అనుమానం పిశాచమైంది...

**కూరగాయల కత్తితో అతి దారుణ హత్య.. ముద్దాయి అరెస్ట్, రిమాండ్.**

**-వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనుమానం చివరికి ఒక కుటుంబాన్ని నాశనం చేసింది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త, తనే కట్టుకున్న భార్యను కూరగాయలు కోసే కత్తితో అతి దారుణంగా హత్య చేసిన ఘటన, అనంతపురం నగరంలో తీవ్ర కలకలం రేపింది. వన్ టౌన్ పరిధిలో, నివాసముంటున్న చాకలి వీరాంజనేయులు తన భార్య, ఇద్దరు చిన్నపిల్లలతో అన్యోన్యంగా జీవిస్తున్నాడు. అయితే ఇటీవలి కాలంలో భార్యపై అనుమానం పెంచుకున్న వీరాంజనేయులు తరచూ గొడవలకు దిగుతున్నాడు. ఈ గొడవలు క్రమంగా తీవ్రస్థాయికి చేరాయి. ఈ క్రమంలో 21వ తేదీ తెల్లవారుజామున భార్యతో జరిగిన ఘర్షణలో వీరాంజనేయులు ఇంట్లో ఉన్న కూరగాయలు కోసే



కత్తిని తీసుకొని ఆమె గొంతు కోశాడు. మొదటి కత్తి, పదున్నుగా లేక తగకకపోవడంతో మరో కత్తిని తీసుకొని మరింత దారుణంగా గొంతు కోసి హత్య చేశాడు. సంఘటన స్థలంలోనే భార్య రక్తపుమడుగులో కుప్పకూలి ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు నేతృత్వంలో లోతైన దర్యాప్తు చేపట్టారు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్న ముద్దాయిని పోలీసులు నేడు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనుమానం అనే పిశాచం ఒక కుటుంబాన్ని పూర్తిగా ఛిద్రం చేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లి కోల్పోయిన ఇద్దరు చిన్నపిల్లల భవిష్యత్తుపై ప్రశ్నార్థకం ఏర్పడింది.

# ఈ నారీ సిఆర్పిలకు శిక్షణ తరగతులు

**మహిళలు ఆర్థిక స్వావలంబనలో పయనించాలి**

**బొమ్మనహల్ ఏపీఎం, ఎంసీ గంగన్న**



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : మన డబ్బులు మన లెక్కలు జీవనోపాదాలు తదితర అంశాలతో కూడిన విషయాలపై సీఆర్పీలకు శుక్రవారం శిక్షణ తరగతులు మూడో రోజు నిర్వహించారు. బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఎంసీ గంగన్న అధ్యక్షతన ఈనారీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం ఎంసీ గంగన్న మాట్లాడుతూ ఈనారిలాగా వ్యవస్థ నిధులు బాధ్యతలు సంఘాలలో బలోపేతం చేయటంలో ఈ నారి పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సిబ్బంది పాత్ర వహించాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలు బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ సెట్ ఇన్స్ట్రక్టర్ రెడ్డి, వెలుగు సీసీలు గౌసిద్ధ, ఎర్రి స్వామి, తిప్పయ్య, ఖజన్న, వివిధ గ్రామాల సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**గుత్తిలో ఎమ్మెల్యే టిడిపి శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ**

గుత్తి, మేజర్ న్యూస్ : యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ నుంచి అధికారంలోకి తీసుకొచ్చి యువతకు పెద్దపీట వేస్తు తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం టిడిపి రాష్ట్రఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన 43వ జన్మదిన వేడుకలు లో బాగంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అధ్యక్షతన గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ అధ్వర్యంలో పట్టణంలోని అర్ అండ్ బి అతిథి గృహం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు టిడిపి శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో వేల్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం టిడిపి కార్యాలయానికి ర్యాలీగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పోందడం ద్వారా పార్టీ నుంచి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి పథకంతో ఇంట్లో ఒకరికి మాత్రమే పథకం వర్తించేది టిడిపి అధికారంలోకి వచ్చాక నారా లోకేష్ సంకల్పంతో తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికీ పార్టీలకు అతీతంగా డబ్బులు వేయడం జరిగిందన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధి కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తు ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీర్వాదంతో బేతాపల్లి గ్రామంలో 22వేల కోట్లు పేట్టుబడి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బర్ధివలి రవితేజ, రవి, లాయర్ సోమశేఖర్, సర్పంచ్ లింగమయ్య, తిమ్మప్ప, రామకృష్ణతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

**జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వకృత్వ పోటీలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ( జనవరి 25 ) పురస్కరించుకొని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డి. ఆదినారాయణ విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని గుర్తు చేశారు. ఆర్థిక, సామాజిక, ఎలాంటి ఇతర ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎం సిరాజ్ అలీ ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి వెంకట రాముడు, ఎం పరమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లో వసంత పంచమి

**చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఐసిడిసి సూపర్వైజర్, టిడిపి నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో స్థానిక అంగన్వాడి సెంటర్ 6లో అంగన్వాడి పిల్లలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముదు ముఖ్య అతిథులుగా పాల్గొని వసంత పంచమి రోజున పిల్లలకు స్లేట్(పలకలు)ల మీద, బియ్యం లోను ఓం, అ, ఆ అంటూ అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ వసంత పంచమి సరస్వతి మాత జన్మించిన రోజు కావడంతో విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకుని చిన్నారుల్లో గ్రహణశక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొంది చక్కటి విద్యావంతుల కాగలరని నమ్మకంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు మీద మహిళలచే టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, కంచి రాముడు ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, మహిళలచే బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, బాల్యవివాహాలు నిర్మూలిద్దామని, బాల్య వివాహాలు జరిగినచో అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త తిలోత్తమ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఐటీ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పిల్లల సమక్షంలో టిడిపి నాయకులు మల్లికార్జున, కంచరాముడు ఆధ్వర్యంలో నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అలాగే పిల్లలు లోకేష్ కు జన్మదిన వేడుకలు తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ లోకేష్ కేవలం ఒక మంత్రి మాత్రమే కాదని తెలుగు తమ్ముళ్లందరికీ కొండంత అండగా నిలిచే "భరోసా" అని కొనియాడారు. ఐటీ మంత్రిగా ప్రపంచ స్థాయి కంపెనీలను ఆంధ్రప్రదేశ్ కు రప్పిస్తూ యువతకు ఉపాధి కల్పనలో విప్లవాత్మక మార్పులు తీస్తున్నారని తెలిపారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 307 to 305/General Funds/15th FC/NCAP/2025-26/TO |
| 2. | Scope of Work | Providing of Patches, making arrangements for Republic Day and Providing Tractors on hire basis and providing Interblock pavements maintenance of Water supply in Anantapuramu Municipal Corporation |
| 3. | Number of works | 19 Nos |
| 4. | Estimate Cost | Rs. 1.20 to 49.00 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https:// tender.apeprocurement.gov.in

**Commissioner Municipal Corporation ANANTAPURAMU.**

## పండగ వాతావరణంలో

# లోకేష్ జన్మదిన వేడుకలు..

**లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 10వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ.**





**- హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ సుందర్, హీరో శివబాలాజీ, ఎంపీ పార్థసారథి, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘనంగా నిర్వహించారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 10వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలకు చెందిన పొజిషన్ సర్టిఫికెట్లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ శ్యాంసుందర్, ఎంపీ పార్థసారథి,సినీ హీరో శివ బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, తొలుతగా తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటి మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నారా లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గ వ్యాప్తంగా ఈరోజు ఒక చరిత్ర సృష్టించేవిధంగా 10వేల మంది లబ్ధిదారులకు ఒకేసారి ఇళ్లపట్టాలు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.. నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. మడకశిరకు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా అమరాపురం కేంద్రంగా వక్క మార్కెట్ ఏర్పాటు చేయమని రైతులు తమ దృష్టికి తీసుకు రావడంతో ఒక్క మార్కెట్ ను కూడా తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా సోలార్ ప్రాజెక్టు, రక్షణరంగం ఫ్యాక్టరీని తీసుకొచ్చామన్నారు. గత వైసిపి నాయకుల చేతకానితనం వల్ల మూతబడిన గార్మెంట్స్ ఫ్యాక్టరీని తెరిపించి వేలమంది మహిళలకు ఉపాధి కల్పించామన్నారు. ఈ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలను మన నియోజకవర్గానికి తీసుకొచ్చామన్నారు. హంద్రీనీవా లైనింగ్ పనులు చేయించా మన్నారు., రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మడకశిర ప్రజల కోసం ఏమైనా చేస్తాననీ,.ఎంతవరకైనా వెళతానని ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.



అనంతరం హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గాన్ని గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారన్నారు. పని ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తిగా పూర్తిగా దృష్టిపెట్టారని, ఇందులో భాగంగా కేవలం 20నెలల్లోనే దశాబ్ధాల తరబడి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తిచేశారన్నారు.. ఎంపీ నిధులను కూడా పెద్దఎత్తున తీసుకొచ్చి నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేశారన్నారు..మడకశిర కోసం సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జిల్లాలోని ఇతర నియోజకవర్గాలన్నీ మడకశిరవైపే చూస్తున్నాయన్నారు. జిల్లా చరిత్రలో ఒకేరోజు 10వేల మందికి పట్టాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఎక్కడా లేదని,. పేదవారి సంక్షేమం, అభివృద్ధి పట్ల ఎం.ఎస్.రాజు కు ఉన్న శ్రద్ధ, ఆసక్తి నన్ను చాలా ఆశ్చర్యపరిచాయన్నారు..

అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ, ఎన్నికలలో భాగంగా నియోజకవర్గానికి కేవలం 18రోజుల ముందు ఎం.ఎస్.రాజు ను చంద్రబాబు నాయుడు, లోకేష్ పంపించారని అతి తక్కువ సమయంలో నియోజకవర్గం మొత్తం తిరిగీ ప్రజల మనసులు గెలుచుకున్నమ్మన్నారు.. నేడు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల సమస్యలను శరవేగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పరిష్కరిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా,వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ 5 మండలాల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, 5 మండలాల అధికారులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.





# పాలకులకు పట్టదా..?



**ఆ కాంట్రాక్టర్ అంటే.. ఎందుకంత గజగజ.. నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు సైతం ఎందుకలా వణికి పోతున్నారు. ఏంటా పూర్వాపరాలు. కథనం 3లో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

**కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం**

**నరకప్రాయంగా మారిన ప్రయాణం..**

**క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయని నగరపాలక సంస్థ ఎస్ఈ**

**స్థానికుల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలు...**

**ఇది హౌసింగ్ బోర్డ్ హౌసింగ్ బోర్డ్ రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ వద్దనున్న రహదారి దుస్థితి..**

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్

గత వైసిపి ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరిన రహదారులపై ప్రజలు పడ్డ ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు అద్వాన స్థితికి చేరిన రహదారులపై పెద్ద ఎత్తున ఉద్యమాలే చేశాయి. ఆ తర్వాత పరిణామ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే ఏముంది గర్వకారణం. సమస్తం నిర్లక్ష్య పీడనం. టెండర్లు దక్కించుకోవడంలో ఉన్న ఆసక్తి కాంట్రాక్టర్లకు నాణ్యమైన రహదారి నిర్మించడంలో లేకుండా పోతోంది. నగరంలో వేస్తున్న అనేక రహదారుల పరిస్థితి ఇలాగే ఉన్నప్పటికీ. ప్రత్యేకించి హౌసింగ్ బోర్డ్ రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ వద్దనున్న రహదారి పరిస్థితి మరింత అధ్వానం. దాదాపు రెండు కోట్ల పైబడి వ్యయంతో నిర్మిస్తున్న ఈ రహదారి రోజులు గడుస్తున్నాయి కానీ.. అడుగు కూడా ముందుకు కదలడం లేదు. సదరు కాంట్రాక్టర్ మాత్రం ఉన్న రహదారిని సైతం చెక్కేసి.. గుట్టలు గుట్టలుగా కంకరను రాశులుగా పోసి వదిలేశారు. అంతే ఆ తర్వాత ఈ రహదారి పక్కకు కన్నెత్తి కూడా చూసినట్టు కనిపించడం లేదు. ఫలితంగా.. గుంతలమయమై కంకర తేలిన ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారడంతో స్థానికుల్లో తీవ్ర అగ్రహావేషాలు పెల్లుబుకుతున్నాయి.

## క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయని నగరపాలక సంస్థ ఎస్ఈ..



అనంతపురం నగరపాలక సంస్థ ఎస్ ఈ రహదారుల నిర్మాణ విషయంలో చూపుతున్న నిర్లక్ష్యం ఆయనకు ప్రయోజనాలు చేకూరుస్తున్నాయేమో కానీ.. స్థానికులకు, అటువైపు రాకపోకలు సాగించే వేలాదిమంది ప్రజలకు మాత్రం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయనటంలో సందేహమే లేదు. కనీసం క్షేత్రస్థాయి పరిశీలన చేసి గుత్తేదారులను హెచ్చరించాల్సిన ఎస్ఈ బాధ్యతలను విస్మరించినట్టుగా వ్యవహరిస్తుండడం గ్రహనీయం. కనీసం పాలకులకు కూడా ప్రజల పాట్లు పట్టవా..?




- దళిత అంగన్వాడీ టీచర్ పై అసభ్యకర వ్యాఖ్యలు
- సభ్య సమాజం తలదించుకునేలా చేసిన ఆయన వ్యవహారం
- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

# ధర్మవరం ఐసిడిఎస్‌లో..
# ఒక్క మ(మృ)గాడు

ఆ కార్యాలయంలో ఆయనిది అతి చిన్న ఉద్యోగం.... అందులోనూ కాంట్రాక్ట్ ఉద్యోగం.. అయితేనేమి.... ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారిణి ఆశీస్సులు చెప్పనలివి కాదు.. అందుకే కాబోలు... ఆ శాఖలో మొత్తం అంతా మహిళా ఉద్యోగులే ఉన్నప్పటికీ... ఆ మ (మృ)గాడు పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా.... ఐ డోంట్ కేర్ అంటూ కొనసాగిస్తూ వస్తోంది. ఆయన నోటి దూల తో పాటు జిల్లా ఉన్నతాధికారిని ఆశీస్సులు మెండుగా ఉండడంతో ఆయన నోటికి హద్దు పద్దు లేకుండా పోయింది. ఇటీవల అక్కడున్న అంగన్వాడి సూపర్వైజర్ల సాక్షిగా ఓ దళిత మహిళ అంగన్వాడీ టీచర్ పై అసభ్యకర రీతిలో నోరు పారేసుకున్నారు.

**దీంతో ఆ మహిళ అంగన్వాడీ టీచర్ తనకు జరిగిన పరాభవాన్ని తట్టుకోలేక తలడిల్లిపోతోంది. తన యూనియన్ నాయకులకు తో పాటు పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆ కాంట్రాక్టు ఉద్యోగి కి భయపడి దళిత అంగన్వాడీ టీచర్ కు అండగా ఉండడానికి సాహసించలేని పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. ధర్మవరం ఐసిడిఎస్ కార్యాల యంలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూడడం తో దళిత సంఘాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.**

శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్

### అసలేం జరిగిందంటే...

ఓ దళిత వర్గానికి చెందిన అంగన్వాడి టీచర్ ధర్మవరం పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తోంది. ఆమె సెల్ ఫోన్ సిమ్ కొద్దిరోజులుగా పనిచేయకపోవడంతో ఆ సమస్యను పరిష్కరించుకోవడం కోసం ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్ళింది. తన సెల్ ఫోన్ సమస్యను అక్కడున్న అధికారినితోపాటు సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్ళింది. సిమ్ యాక్టివేషన్ లో భాగంగా అధికారినిలు కంపెనీకి ఫోన్ చేసి పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తున్నారు. ఇందులో ఎటువంటి సంబంధంలేని కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న కోఆర్డినేటర్ మహిళా ఉద్యోగుల వద్దకు వెళ్లి విషయం తెలుసుకుని అవసరమైతే తమ వంతు సహకారం అందించాలి అలా కాకుండా ఆ దళిత అంగన్వాడీ టీచర్ పై పత్రికల్లో రాయలేని భాషను ఉపయోగిస్తూ సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించినట్లు విశ్వసనీయ సమాచారం. తాను నోరు పారేసుకున్న ఆ వ్యాఖ్యలు ఆ దళిత మహిళ అంగన్వాడీ టీచర్ కుటుంబ సభ్యులకు తెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందని విషయాన్ని కూడా గ్రహించని మానవ మృగం వాడిన భాష తోటి మహిళల్లో సైతం ఆగ్రహ వేషాలు వ్యక్తమైన ఆ జిల్లా ఉన్నతాధికారునికి భయపడి నోరు మెదపని పరిస్థితి ధర్మ వరం ఐసిడిఎస్ కార్యాలయంలో ఇటీవల చోటుచేసుకుంది.

### ఆయన చెప్పినట్లు వింటే ఓకే...లేదంటే....

ధర్మవరం ఐసిడిఎస్ శాఖ కార్యాలయం తో పాటు అంగన్వాడి సెంటర్లలో అందరూ మహిళా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దాదాపు 300 మంది మహిళా ఉద్యోగుల తో పాటు అంగన్వాడి టీచర్లు ఉన్నారు. వీరందరిలో కాంట్రాక్టు పద్ధతిన ఓ పురుష ఉద్యోగి పనిచేస్తున్నారు. ఇంతమంది మహిళల మధ్య ఒక పురుష ఉద్యోగి పని చేయడం సరైన చర్య కాదని పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. కమ్యూనిటీ కోఆర్డినేటర్గా పనిచేస్తున్న ఉద్యోగి అక్కడ సఖ్యతగా లేకపోగా అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, సిడిపిఓ ను సైతం లెక్కచేయకుండా మానసికక్షోభకు గురిచేస్తున్నట్లు సమాచారం. మామూళ్లకు అలవాటు పడిన సదరు పురుష ఉద్యోగి బదుల్ల పేరుతో డబ్బులు అడగడం ఇవ్వకపోతే ఫర్ సెల్ఫోన్లకు వెళ్లే మెసేజ్లు తదితర వాటిని తొలగించడం వంటి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు అలవాడి వర్కర్ల ద్వారా తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే ఇబ్బందులు పెడతాడని భయపడిన కొందరు అడిగినంత బదులు రూపంలో ఇచ్చిన డబ్బులను కొద్ది రోజుల తర్వాత తిరిగి అడిగితే వారిని సైతం నానా దుర్భాషలాడుతూ చిత్రహింసలు గురి చేసే పరిస్థితి ఉండడంతో అంగన్వాడి టీచర్లు బయటికి చెప్పుకోలేక అంతర్గతంగా కృంగిపోయే పరిస్థితి ఇక్కడ నెలకొంటుంది.

### మద్యం సేవించి విధులకు హాజరు?...

ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఆ ఒక్క మ(మృ)గాడు నిత్యం మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారన్న ఆరోపణలు కొందరు మహిళా ఉద్యోగులతో పాటు అంగన్వాడి టీచర్స్ సైతం వ్యక్తం చేసే పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది. కోఆర్డినేటర్ పై భారీ ఎత్తున అవినీతి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని సాక్షాత్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాల ఇన్చార్జ్ హరీష్ బాబు తో పాటు పరిటాల శ్రీరామ్ దృష్టి కూడా అంగన్వాడీ వర్కర్లు తీసుకెళ్లినట్లు సమాచారం. చివరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిర్యాదు చేసిన ఆమె పట్టించుకోకపోగా ఆ పురుష ఉద్యోగికి సపోర్టుగా నిలవడం అంగన్వాడీ టీచర్లలో ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకొని కమ్యూనిటీ కోఆర్డినేటర్ ను సస్పెండ్ చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు.

### కమ్యూనిటీ కోఆర్డినేటర్ పై ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన దళిత అంగన్వాడి టీచర్..

ధర్మవరం ఐసిడిఎస్ లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ నానా బూతులతో అవమానక రీతిలో వ్యవహరిస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగేందర్ రెడ్డి పై అంగన్వాడీ టీచర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనతో పాటు తన తోటి అంగన్వాడీ టీచర్లను సైతం తమ క్యారెక్టర్ ను కించపరిచేలా మాట్లాడుతూ నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఆర్డీవో మహేష్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా పిడి పట్టించుకోకపోవడం వలన ఇది లేని పరిస్థితిలో ధర్మవరం ఆర్డీవో ని సంప్రదించాల్సి వచ్చిందని పలువురు అంగన్వాడి వర్కర్లు కన్నీటి పర్యంతమయ్యారు.



## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన ఎంపీ పార్థసారథి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పెనుగొండ పట్టణంలోని మడకశిర రోడ్డు నందుగల పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ పార్థసారథి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, యువ నాయకుడు బికే సాయికళ్యాణ్, అనంతరం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు యువ గళం పాదయాత్ర చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బికె పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్, ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎం.ఆర్.సి కార్యాల యం ఆవరణలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాదేవి సరస్వతి అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలునిర్వహించారు. విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు నాగరాజు, గంగాధర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు విద్యార్థులు, అమ్మవారిని దర్శించుకున్నారు. పుష్పాలతో అలంకరించిన సరస్వతి దేవి విగ్రహం ఆవరణకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజా కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు కమిటీ సభ్యుల సహకారంతో బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. చిన్నారులు ఆనందంగా బిస్కెట్లు స్వీకరించగా, కార్య క్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ వసంత పంచమి విద్యకు, జ్ఞానానికి ప్రతీకగా నిలిచే పవిత్ర దినమని పేర్కొన్నారు. సరస్వతిదేవిని ఆరాధించడం ద్వారా విద్యార్థులు జ్ఞానం, వివేకం, కళలలో ప్రావీణ్యం సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవు తుందని, సమాజాభి వృద్ధికి విద్యార్థులు శక్తివంతమైన భవిష్యత్తుగా నిలవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు మహబూబ్ షరీఫ్, పాఠశాల సిబ్బంది వెంకటనారాయణ, పార్వతి, జమీల, విజయలక్ష్మి, కరిముల్లా, ఎం.ఆర్.సి జానకిరామ్ , శంకర, విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు గంగాధర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## రక్తదానంలో కావిడి ప్రవీణ్ కుమార్

### మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



తనకల్లు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించు కుని కదిరిలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా తనకల్లు మండల తెలుగుయువత మండలాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆయనను నాయకులు, కార్యకర్తలు అభినందించారు. రక్తదానం మహాదానం అనే నినాదంతో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు,యువకులు పాల్గొని సేవాభావాన్ని చాటారు. రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు. నారా లోకేష్ ప్రజాసేవలోమరింత ఉన్నత స్థాయికి చేరాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుమర్రి గ్రామంలో చింతపండు ప్రాసెసింగ్ చేస్తున్న వృద్ధ మహిళలతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మమేకం



బ్యూరో, మేజర్ న్యూస్ :మడకశిర మండలంలోని కల్లుమర్రి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శుక్రవారం సందర్శించారు. జీవనోపాధిగా చింతపండు ప్రాసెసింగ్ చేస్తున్నవృద్ధ మహిళలు భూవమ్మ, రామక్క, లక్ష్మిమ్మలతో స్నేహపూర్వకంగా జిల్లా కలెక్టర్ మమేకమైవారి సమస్యలు, అవసరాలు, ఉపాధి పరిస్థితులపై తెలుసుకున్నారు. చింతపండు ప్రాసెసింగ్ ద్వారా పొందుతున్న ఆదాయం, పని పరిస్థితులు, మార్కెటింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై మహిళలతో చర్చించిన కలెక్టర్, గ్రామీణ మహిళల జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రెండు కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలో కందులు సాగు చేసిన రైతుల నుండి కందులు కొనుగోలు చేయడానికి మండలంలో రెండు కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మార్కెట్ డిఎం గీత తెలిపారు. మండల వ్యాప్తంగా కంది పంట సాగు చేసిన రైతుల సౌకర్యార్థం రాళ్ల అనంతపురం, మల్లేపల్లి గ్రామాలలో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంది పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి ఆసక్తి గల రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులను పరిశీలించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, ఏజెన్సీ నిర్వాహకులు కోన రవీంద్ర, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం పరితపిస్తున్న నాయకుడు నారా లోకేష్

**వెంకటాపురంలో నారా లోకేష్**
**జన్మదిన వేడుకల్లో పరిటాల సునీత..**
**నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున లోకేష్ జన్మదిన వేడుకలు...**



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు కోసం చిన్న వయసులోనే తపన పడుతున్న నాయకుడు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలోని వెంకటాపురంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం లోకేష్ పేరు మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడా నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో నిర్వహించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు చేశారు. అన్నదానం, ఆస్పత్రులలో బ్రెడ్లు పాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ చిన్న వయసులోనే మంత్రి నారా లోకేష్ కష్టపడుతున్న తీరు నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యారన్నారు. ఆ తర్వాత పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మంత్రి అయ్యాక విద్యాశాఖలో చాలా మార్పులు తీసుకొచ్చారన్నారు. ఐటి పరంగా ఆంధ్రప్రదేశ్ పేరును మరోసారి దేశవ్యాప్తంగా చర్చించుకునే విధంగా ఆయన పని చేస్తున్నారని తెలిపారు. ఆయన రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కొరకే 2కే రన్ నిర్వహణ.

**ఆర్డిఓ మహేష్.**



ధర్మవరం మేజర్ న్యూస్ ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కొరకే 2 కే రన్ నిర్వహించడం జరిగిందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో 2కే రన్ కార్యక్రమం ఆర్డీవో మహేష్ జండా ఊపి ప్రారంభించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఎన్నికల నమోదు అధికారి ,రెవెన్యూ డివిజనల్ అధికారి, ధర్మవరం నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో 2 కిలోమీటర్ల రన్ (2 కె రన్) కార్యక్రమాన్ని పోతుకుంట శివాలయం నుండి జూనియర్ కాలేజ్ మైదానం వరకు నిర్వహించడం జరిగిందన్నారు..ఈ 2కే రన్?లో మునిసిపల్ కమీషనర్ వెంకట రమణయ్య, తహశీల్దారు సురేష్ బాబు , ఎంపీడీవో సాయి కృష్ణ లతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, ఎన్జీవో ఉద్యోగస్తులు , వివిధ ప్రజాసంఘాలు , వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు, యువతి, యువకులు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. .కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ప్రోత్సహించి, ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం అనంతరం 2కే రన్ లో పాల్గొని మొదటగా గమ్యాన్ని చేరుకున్న వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలంటే.. అంతా వారి ఇష్టమేగా!!

- సమయానికి రారు... ముందే పలాయనం
- నిబంధనలకు పాతరేసిన ఉపాధ్యాయులు
- 3:15 గంటలకే పాఠశాల మూసి తిరుగు ముఖం
- విద్యార్థులను పని పిల్లలుగా మార్చిన ఉపాధ్యాయులు
- చదువు వదిలేసి కుర్చీల మోతలో చిన్నారులు
- నేటి దినపత్రిక సూర్య విజిట్ తో బయటపడిన

**బత్తలపల్లి ప్రైమరి ప్రభుత్వ పాఠశాల బాగోతం**




**బత్తలపల్లి మేజర్ న్యూస్:** సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు సమాజ విలువలను బోధించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. అందుకే సమాజంలో గురువులుగా ఉపాధ్యాయులకు అత్యంత విలువ గౌరవం ఉంటుంది. అటువంటి గౌరవభావానికి స్థలవంతులు తీసుకురాకుండా జాగ్రత్తగా మసులుకోవాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయులలో ఉండాలి. ప్రస్తుతం కార్పొరేట్ వ్యవస్థ మిత్రునించడంతో ధనవంతులు, మధ్యస్థాయి కుటుంబీకులు తమ పిల్లలను ఆ వైపు పంపిస్తున్నారు. ఇక సర్కారు బడులలో చదివేది కేవలం నిరుపేద కుటుంబీకులే. అలాంటి నిరుపేద విద్యార్థులను విద్యలో మేధావులుగా తీర్చిదిద్ది ప్రభుత్వ పాఠశాలలకు మరొకటి దీటు రాదని నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఎంతో ఉంది. అయితే కొందరు ఉపాధ్యాయులు వాటిని కాలరాశి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. బోధనలో నిర్లక్ష్యం వహిస్తూ నెల జీతమే ప్రధానంగా వారి దినచర్యగా మారడంతో ఆ వృత్తికే కలంకంగా మారుతున్నారు. అందుకు చక్కటి తార్కాణం బత్తలపల్లి ప్రేమరి స్కూల్ ను చెప్పొచ్చు. ఈ స్కూల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణంలో ఉన్నప్పటికీ ఆ ఉపాధ్యాయులు వ్యవహరించిన తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య పాఠశాలను విజిట్ చేయగా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం సమయపాలన బట్టబయలైంది.



**సమయపాలనకు పాతరేసి...**

విద్యార్థులకు మంచి బోధన అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఆశయాలను ఆకాంక్షలను నీరుగారుస్తూ తామింతేనంటూ అక్కడ ఉపాధ్యాయులు తమ నిర్లక్ష్య భావాన్ని నిరూపించుకున్నారు. శుక్రవారం దినపత్రిక సూర్య విజిట్ చేయగా ఉపాధ్యాయుల నిండా నిర్లక్ష్యం బట్టబయలైంది. మధ్యాహ్నం 3: 40 గంటలకు బందు చేయాల్సిన ప్రైమరీ స్కూలును 3:15 గంటలకే ఉపాధ్యాయులు పిల్లలను బయటకు పంపేసి పాఠశాలకు తాళం వేసుకొని వెళ్లారు. ఇంకా 25 నిమిషాలు సమయం ఉండగానే పాఠశాలను ఇబ్బంది చేయడం పలు విమర్శలకు దారితీస్తోంది. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణంలోని ఇలా జరుగుతుంటే మిగతా ప్రాంతాలలో నీ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పకనే తెలుస్తోంది.

**బోధన వదిలేసి పని పిల్లలగా మారిన విద్యార్థులు....**

పిల్లలకు బోధన అందించాల్సిన ఉపాధ్యాయులు వారిని పని పిల్లలుగా మార్చేసి దాష్టీకాన్ని ప్రదర్శించారు. బోధన వదిలేసిన ఉపాధ్యాయులు కాలక్షేపం కోసం చెట్ల కింద వేసుకున్న కుర్చీలను మోయడానికే పరిమితం చేసినట్లు ఉంది అక్కడ. దీంతో చిన్నపిల్లలు కుర్చీలను మోసే పనిలో నిమగ్నమయ్యారు. తమ పిల్లలకు ప్రభుత్వ స్కూల్లో మంచి చదువును తీసుకురావాలనుకున్న తల్లిదండ్రుల ఆకాంక్షలను కాలరాస్తూ కేవలం పనులకే పరిమితం చేయడం తల్లిదండ్రుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తంఅవుతున్నాయి. ఉన్నతాధికారులు బత్తలపల్లి ప్రైమరీ స్కూల్ పై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధ్యాయుల అలసోత్వాన్ని రూపుమాపి చిన్నారులకు సరైన విద్యను బోధించేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**- ఏఓ శంకర్ నాయక్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రైతుల సౌకర్యం కోసం గోరంట్ల మండలంలో కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గోరంట్ల మండల కేంద్రంలోని గత ఖరీఫ్ లో సాగు చేయబడిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ఒక కింటాకు రూ.8వేలు మద్దతు ధర కల్పించడం జరిగింది. అందుకుగాను మండలంలోని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఖరీఫ్ లో సాగు చేయబడిన కంది రైతులు ఈ పంట నమోదు నందు చేయించుకున్న రైతులందరూ ఇందుకు అర్హులు కావున ఆసక్తి కలిగిన రైతులు ప్రతి ఒక్కరూ మీ రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి పట్టాదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డ్ సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి మీరు కొనుగోలు కేంద్రాల ద్వారా మీ యొక్క పేరును నమోదు చేయించుకోవాలి. అందుకు సంబంధించిన కందిలో తేమశాతం 12శాతం లోపు ఉండాలి. ఇప్పటివరకు మండలంలో 548 హెక్టార్లలో కంది సాగు చేయబడినది కావున సాగు చేయబడిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ తెలియజేశారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు:

**శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం**



**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్:** వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని స్థానిక శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సరస్వతి పూజ, అక్షరా భ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో భక్తిభావం వెల్లివిరిసింది. సరస్వతి పూజ: ఉదయాన్నే విద్యా బుద్ధుల ప్రదాత సరస్వతీ దేవి చిత్రపటానికి పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, పండ్లతో అలంకరించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అక్షరాభ్యాసం: ఈ సందర్భంగా మండలంలోని పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులకు పాఠశాల ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లలకు విద్యాబుద్ధులు బాగా వస్తాయని, సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# 93 మందికి మెగా చెక్కుల పంపిణీ..

**-మెగా చెక్కుల కింద 76,30,000 రూపాయలు లబ్ధిదారులకు అందజేత.**
**-మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు ఉత్సాహ, సమాన్, స్వాభిమాన్ అనే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పథకం ద్వారా 93 మంది లబ్ధిదారులకు మెగా చెక్ రూ.76,30,000 ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ్, బెస్త శ్రీనివాసులు, కోటికి రామాంజనేయులు, మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్ ,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ లక్ష్మీనారాయణ ,కమ్యూనిటీ ఆర్గనైజర్ నారాయణస్వామి, సుగుణ, భువనేశ్వరి, అరుణ, శిరీష ,పరంజ్యోతి, రిసోర్స్ పర్సన్స్, పీఎం స్వామి నిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# త్వరితగతిన కందుల కొనుగోలు చేపట్టాలి: ఆర్డీఓ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా మండలంలో కందుల కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆర్డీఓ మధుసూదన్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయాన్ని ఆయన పరిశీలిచారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన కందులను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లమాడ సర్కిల్ కార్యాలయం తరలింపు వద్దు

### వైఎస్ఆర్సిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్లుగా నల్లమాడలో కొనసాగుతున్న పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఉన్నఫలంగా ఓబులదేవరచెరువు మండలానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తరలింపుకు అడుగులు వేయడంపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం ముందు వైఎస్సార్ సీపీ నాయలు తరలివచ్చి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ తో పాటు సర్కిల్ కార్యాలయం నల్లమాడలో ఉండడం చేత ఈ మండల వాసులతో పాటు ప్రక్క మండలాల ప్రజలకు కూడా ఇటువంటి ఇబ్బందులకు కలగకుండా ఉండేదని, అలాంటిది ఉన్నపలంగా సర్కిల్ కార్యాలయాన్ని మార్చడానికి కారణాలను ప్రజలకు వివరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు డిమాండ్ చేశారు. నల్లమాడ నుంచి సర్కిల్ కార్యా లయం తరలిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను వైఎస్ఆర్సిపి ఇతర పార్టీలతో కలిసి ఆందోళనకు చేపడతామన్నారు. పోలీస్ సర్కిల్ కార్యాలయా తరలింపు ప్రక్రియను ఆపివేయాలని డిమాండ్ చేశారు. సర్కిల్ కార్యాలయం తరలిపోవడం వలన నల్లమాడ మండలానికి త్రీవ్ర నష్టం జరుగుతుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర బీసీసెల్ సంయుక్త కార్యదర్శి పోరకల రమణ, మండల వైయస్ ఎంపీపీ సూర్యనారాయణ, సర్పంచులు బొజ్జనాయక్, కుళ్లాయప్ప, ఆనందనాయక్, నాయకులు. ఏం చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజునాయుడు, కోనపల్లి నరసిం హారెడ్డి, మాజీ కన్వీనర్ రామాంజనేయులు,తిరుపాల్ రెడ్డి, కాయల సూర్య నారాయణ, రమేష్ యాదవ్, రాజేంద్ర నాయక్, నారాయణ స్వామినాయక్, షంషీర్, చంద్రహాస్ రెడ్డి, రవి, గంగరాజు, కాంగ్రెస్ నాయకులు గౌస్ బాషా, సిపిఐ నాయకులు చంద్ర, గంగాద్రి, తదితర నాయకులు ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఆహ్వానం



నల్లమాడ, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవోపేతంగా నిర్వ హించడం జరుగుతోంది. అందులో భాగంగానే రాష్ట్ర రాజధాని అమరావతిలో గవర్నర్ లో భవన్ వద్ద హాట్ హోమ్ నిర్వహించే కార్యక్రమానికి నల్లమాడ మండల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొనవలసిందిగా లోక్ భవన్ అమరావతి నుంచి ఆహ్వానం అందినట్లు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి తమ పాఠశాల తరఫున ప్రధానోపా ధ్యానికి ఆహ్వానంరావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, వార్డెన్ సత్య నారాయణ అభినందనలు తెలియజేశారు.

## లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విఆర్ఓ, వీఆర్ఏలు..



మడకశిర రూరల్ న్యూస్: మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం రోజు సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పదివేల ఇళ్ల పట్టాల పంపిణీలో భాగంగా మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయతీ పరిధిలో గల జమ్మానిపల్లి తురకవాండ్లపల్లి గౌడనహళ్లి గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వీఆర్వో వీఆర్ఏలు మరియు స్థానిక కూటమి నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులతోపాటు జమ్మానిపల్లి మురళి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



శ్రీ సత్యసాయిజిల్లా బ్యూ రో, మేజర్ న్యూస్ : మడకశిర మండలం కల్లుమర్రి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ .శ్యాంప్ర సాద్ శుక్రవారం ఆకస్మి కంగా సందర్శించారు. ఆసుపత్రి రికార్డులు, వసతులు, కార్యాచరణను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో అపరి శుభ్రత, పిచ్చిమొక్కల పెరుగుదల గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలలో హైరిస్క్ కేసుల నమోదు మరింత బలోపేతం చేయాలని, ముందస్తు ప్రసవ ప్రణాళికను సమర్థవంతం గా అమలు చేయాలని ఆదేశించారు. మాతశిశు మరణాల నివారణకు అవస రమైన వైద్య చర్యలు సకాలంలో తీసుకోవాలని, సేవల నాణ్య తను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన మార్గదర్శ కాలు, సూచనలు అన్నింటిని కచ్చి తంగా అమలు చేస్తామని వైద్య అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల తుది ఏర్పాట్ల సమీక్ష..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్ ఈరోజు పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానాన్ని సంయుక్తంగా తనిఖీ చేశారు. ప్రజలకు మరియు విఐపిలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సీటింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను కల్పించాలని, అలాగే వివిధ శాఖల ప్రదర్శన శకటాలు (ఖ్రఎశ్రీఖ్రబఇ) మరియు స్టాళ్ల ఏర్పాటులో సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరేడ్ మార్చ్-పాస్ట్, ధ్వజారోహణ, మరియు వివిధ శాఖల సంబంధించి కలెక్టర్ నిర్దిష్ట ఆదేశాలు జారీ చేశారు. ఈ వేడుకల స్థాయిని దృష్టిలో ఉంచుకుని విజయం సాధించాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

## దాసరపల్లి గ్రామస్తులకు ఇంటి పట్టాలు పంపిణీ



గుడిబండ మేజర్ న్యూస్: గుడి బండ మండలం దాసరపల్లి గ్రామానికి చెందిన ఇల్లు లబ్ధిదా రులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు మడకశిర లోని ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమంలోని గుడిబండ తహసిల్దార్ శ్రీధర్, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప క్రషర్ చంద్రప్ప నాగరాజు తిప్పేస్వామి చేతుల మీదుగా ఇంటి పట్టాలను పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు దాసరపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్ ప్రాముఖ్యతపై అవగాహన



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో ఓటర్ ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు , ఈ సందర్భంగా వారు తహసిల్దార్ కార్యాలయం నుంచి ఎన?స?ర్ జడ్పీహెచ?స్ పాఠశాల వరకు ర్యాలీగా వచ్చి విద్యార్థులకు ఓటర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఓటు వల్ల మనకి కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు, మన ఓటు కొత్త తరానికి నాంది పలుకుతుందని ఆమె పేర్కొన్నారు, ఆ తర్వాత పాఠశాలలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు ఓటు మనందరి హక్కు , ఓటును అమ్ముకోకూడదని తెలిపారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ నాగరాజు నాయక్ , బిఎల్వోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దారెడ్డి చేసిన ఆరోపణలు నిరూపించాలి...!

- అధికారులు చర్యలు తీసుకొని నిజాలు నిగ్గు తేల్చాలి..
- లేదంటే తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..
- టిడిపి కౌన్సిలర్లు



తాడిపత్రి, మేజర్ న్యూస్: పెద్దారెడ్డి చేసిన ఆరోపణలు నిరూపించాలని టిడిపి కౌన్సిలర్లు సవాల్ విసిరారు. పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై, ఎర్ర వంక ఆక్రమణ పై జిల్లా కలెక్టర్ కు వైయస్సార్సీపి సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి గత కొద్దిరోజుల క్రితం ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. చేసిన ఆరోపణలు నిరూపించాలని టిడిపి కౌన్సిలర్లు శుక్రవారం ఆందోళన కు దిగారు. కౌన్సిలర్లు జేసీ నివాసం నుండి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు వేల మందితో కలసి ర్యాలీగా పెద్దారెడ్డి తండ్రి విగ్రహం వద్దకు చేరుకొని వినతి పత్రం సమర్పించారు. అనంతరం పెద్దారెడ్డి చేసిన ఆరోపణలను అధికారులు చర్యలు తీసుకొని నెగ్గు తేల్చాలని తాసిల్దార్ సోమశేఖర్ కు ఎంపీడీవోకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ..మంగళవారం లోపు సమాధానం కావాలని లేదంటే తాసిల్దార్ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. మరోవైపు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ఎక్కడైనా చర్చకు రావాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డికి సవాల్ విసిరారు. రాయలసీమ పౌరుషాన్ని తక్కువ అంచనా వేయొద్దంటూ కేతిరెడ్డి వ్యాఖ్యానించారు. జేసీ వర్గీయులు కూడా అదే స్థాయిలో ప్రతిసవాళ్లు చేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. తాడిపత్రిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి భారీ ఎత్తున పోలీసు బలగాలతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇరువురు నేతల ఇళ్ల మధ్య ఉన్న కళాశాల మైదానం పోలీస్ వలయంలోకి మారింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హెచ్చరించారు. మరోవైపు కేతిరెడ్డి పెద్దారెడ్డి పై తాడిపత్రి, అనంతపురం పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు చేశారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




పరిగి మేజర్ న్యూస్:రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్? జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నారా లోకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు అనంతరం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూనేటి యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడిగా నారా లోకేష్ రాష్ట్ర ఐటీ, విద్యా రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దూరదృష్టితో కూడిన పాలన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతులపల్లి లోకేష్ రమేష్ జూలా రెడ్డి సర్పంచ్ శివ జగనాథ్ రెడ్డి మోదశివ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం పై అవగాహన



కదిరి అర్బన్, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కదిరి తాసిల్దార్ ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఓటర్ల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, వీఆర్వో విజయ్, ఎంఈఓ లు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రత్నగిరి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాముఖ్యత

**వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం**





**అగళి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రోళ్లమండలం రత్నగిరిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవము కన్నుల పండువ గా జరిగాయి. శుక్రవారం ఉదయం దీక్ష హోమము, జపానుస్తానాలు, బలి ప్రధానం,అభిషేకం, అర్చనలు, నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవము,మహా మంగళహారతి, బ్రాహ్మణ సంతర్పణ, సాయంత్రం దీక్ష హోమం,బలి ప్రధానం, మహా మంగళహారతి,ప్రసాద వినియోగం కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు శనివారం పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం,శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మ రథోత్సవము మరియు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమము,రాత్రి రత్నగిరి గ్రామం పురవీధుల్లో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల రథోత్సవం కార్యక్రమంలు నిర్వహించబడునని ఆలయ కమిటీ వారు తెలిపారు. రేపు ఆదివారం వసంతోత్సవము అభిషేకము,అర్చన, అంకురం, విసర్జన, ధ్వజావరోహణం, మహా మంగళహారతి,బ్రాహ్మణ సంతర్పణ,రాత్రి శయ నోత్సవం, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించబడునని వారు తెలిపారు. కొన్ని శతాబ్దాల క్రితం, ఒక మహాసంస్థానపు రాజధాని రత్నగిరి నగరం వైభవోపేతమైనది, సుసంపన్నమైనది, ఎన్నో విశేషాలతో విరాజిల్లింది. ప్రధాన రత్నగిరి నగరం చుట్టూ శతృదుర్భేద్యమైన పెద్ద కోట ఉంది. కోటలో ప్రవేశించుటకు నాలుగు దిక్కులలో నాలుగు మహాద్వారాలు కలవు. అందులో దక్షిణ ద్వారపు ప్రవేశ మార్గంలో ఎడమవైపున ఒక పెద్ద పుట్ట ఉంది. ఆ పుట్టలో పురాతనమైన, మహిమాన్వితమైన ఒక "దైవసర్పం"ఉంది. ఆ సర్పం ఆ పుట్ట పరిసర ప్రాంతాలలో సంచరిస్తుంది. గ్రామప్రజలు చాలామంది దానిని చూసినారు. అలా ఆ దైవసర్పం దర్శించుకున్న వారికి ఏదోవిధంగా అదృష్టం కలిసొచ్చి వారి జీవితాలు బాగు పడినట్లు వారే చెప్తారు. ఆ పుట్టకు చాలా మంది భక్తిశ్రద్ధలతో పూజలు చేసేవారు. ఒకరోజు మదలూరు నుండి అటువైపుగా వెళు తున్న గొర్రెల వ్యాపారులు, దారి మధ్యన చీకటి పడడంతో అలసిపోయిన ఆ బాటసారులు, ఆ పుట్టను గమనించక ఆ రాత్రికి ఆ పుట్ట సమీపంలో నిద్రపోయారు. ఉదయం నిద్రలేచి గమనిస్తే పక్కనే భయంకరమైన పెద్ద పుట్ట ఉంది. ఆ పుట్ట మహిమ గురించి స్థానికులు ఆ బాటసారులకు తెలియజేశారు. తద్వారా మా నుండి ఏమైనా అపచారం జరిగి ఉంటే మమ్మల్ని మన్నించు, మేము చేస్తున్న ఈ వ్యాపారంలో మంచి లాభాలు వస్తే నీకు గుడికట్టిస్తాము, అని మొక్కుకొని వెళ్ళిపోయారు. వారి వ్యాపారంలో వారికి మంచి లాభాలు వచ్చాయి. వారు భక్తిశ్రద్ధలతో పుట్టకు రాతి మంటపం కట్టించి, భక్తిశ్రద్ధలతో కొలవడం మొదలు పెట్టారు. ఇలా దినదినాభివృద్ధిగా భక్తుల సంఖ్య పెరిగింది. ఇదే రత్నగిరిలో నివసిస్తున్న బ్రాహ్మణుల ఇలవేల్పు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడే, కాబట్టి ఆ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో రత్నగిరి గ్రామస్థులు, మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సహకారంతో దశాబ్దాల క్రితం ఆ పుట్టకు చక్కని గుడిని నిర్మించి, శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల శిలా విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతి అమావాస్య, పౌర్ణమి, మంగళవారం, షష్టి, విశేష రోజులలో, స్వామి వారికి విశేష పూజలు, నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మరతోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇలా ఈ సంవత్సరం కూడా రత్నగిరి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఘనంగా మంత్రి

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**



**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి, తెదేపా భవిష్యత్తు నాయకులు, మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు తెదేపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులనడుమఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కేక్‌ను కట్ చేయడం జరిగింది. అనంతరం మెగా రక్తదాన శిబిరంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆపై మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ యువతలో పెద్దఎత్తున స్పందనఉందని, నారా లోకేష్ నాయకత్వాన్ని తెలియకనే తెలియజేస్తోందన్నారు. ఇవాళ రాష్ట్ర రాజకీయాలను గమనిస్తే జగన్ ఓ సారి ముఖ్యమంత్రిఅయ్యారని, మళ్లీ సీఎం కావాలని ఆరాట పడుతున్నారని, సమాజంలో ఎవరూ కూడా మళ్లీ జగన్ నాయకత్వాన్ని కావాలని కోరుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, ప్రజలఅభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తూ భావితరాల తరాల నాయకుడిగా నారాలోకేష్ ముందుకు పయనిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే రోజుల్లో రాష్ట్రానికే కాదు.. దేశానికి కూడా ప్రభావ ప్రతిభావంతమైన నాయకుడు నారాలోకేష్ అవుతారని తెలి పారు. జగన్‌కు ఉన్న నెగిటివ్ లక్షణాలు నారా లోకేష్‌కు లేవన్నారు. నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షిం చారు. ఎన్టీఆర్ నాయకత్వంలో స్థిరమైన నాయకత్వాన్ని అందిస్తే. .ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఎన్టీఆర్ మార్గదర్శ కత్వం తో ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపును తీసుకొస్తే. .తెలుగుజాతికి నమ్మకాన్ని, స్థిరమైన జీవితాన్ని ప్రపంచదేశాలలో ప్రత్యేకమైన వంటి ఆత్మవిశ్వాసాన్ని తెలుగు వారిలో నింపిన టువంటి ఘనత సీఎం చంద్ర బాబుది అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబుల కంటే నారాలోకేష్ మరింత మెరుగ్గా రాణిస్తారని, తెలుగువారి ఘన కీర్తికి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మరింతగా ఉంచుగలుగుతారనే నమ్మకాన్ని ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందన్నారు. టిడిపి ఆవిర్భావంనుంచి సమాజహితం కోసం, కార్యకర్తల శ్రేయస్సుకోసం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు చదువు, కార్యకర్తల కోసం సంక్షేమ నిధి, ఎవరైన చనిపోతే వారికి ఆరోగ్యబీమా వర్తింపు చేస్తోందని తెలిపారు.రానున్న రోజులలో మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో పనిచేస్తామని, ఆయన ఆలోచనలతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. మంత్రి నారాలోకేష్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు మరింతగా సేవ చేస్తారని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపాపట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛకార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, కె.ఎస్.బహావుద్దీన్, క్రిష్ణమనోహర్ నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పరిటాల రవి 21వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అన్నదానానికి సంబంధించిన వంటల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** మాజీ మంత్రి, టిడిపి నాయకుడు స్వర్గీయ పరిటాల రవీంద్ర మరణించి 21 ఏళ్లు పూర్తయింది. 2005సం, జనవరి 24న ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన పరిటాల రవీంద్ర నేటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారు. ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమానికి వచ్చే అభిమాన సందోహం చూస్తే ఆయన పట్ల ప్రజలకు ఉన్న అభిమానం ఎలాంటిదో అర్థమవుతుంది. శనివారం రోజు రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవి 21వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను పరిశీలించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో పరిటాల ఘాట్ ను ప్రత్యేకంగా అలంకరిస్తారు. ప్రతి ఏటా వర్ధంతి రోజున అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వేలాదిమందికి జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన వంటలు చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలిసి పొయ్యి వెలిగించి ప్రారంభించారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ కి ఎక్కడా అంతరాయం కలగకుండా పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. శనివారం ఉదయం పరిటాల కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన తర్వాత వర్ధంతికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి..



# పచ్చ అశోక్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్టింగ్ అన్నదానం**
**నారా లోకేష్ యువదళం ట్రస్టును ఏర్పాటు చేసిన పచ్చా అశోక్**
**లోకేష్ పేరిట సేవా కార్యక్రమాలకు శ్రీకారం**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువనేత యువగళం సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల యువనేత నారా లోకేష్ యువగళం టీం సభ్యులు యువగళంలో నారా లోకేష్ పాదయాత్రలో కీలక పాత్ర పోషించి అయన వెంటే నడిచి యువగళం టీంకు తనవంతు సహాయ సహకారం అందించిన టీడీపీ నేత పచ్చా అశోక్ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోరంట్ల పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా తరలి వచ్చిన కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు సమక్షంలో నారా లోకేష్ బర్త్ డే కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జిల్లా కార్యదర్శి నరేష్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నారాలోకేష్ యువదళం ఏర్పాటు : పచ్చ అశోక్ నారా లోకేష్ యువ దళం ట్రస్టును ప్రారంభిస్తున్నామని అందుకు సంబంధించిన పోస్టర్లను మండల టిడిపి నాయకులు చేతుల మీదుగా విడుదల చేశారు. గోరంట్ల పట్టణంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నేత పచ్చ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, తెలుగు యువత అధ్యక్షులు అచ్యుత్ చౌదరి, నిమ్మల విద్యాధరణి, అనుమోలు హరి, సుబ్బారెడ్డి, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, నబీ రసూల్, హాసేన్ ఖాన్, రాజారెడ్డి, ఆగిశం నాగరాజు, ఉత్తమ రెడ్డి, వృషభ, కలీం, జనసేన కావేరి, శామీర్, కురుబ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలిసిన అరవింద రెడ్డి



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం చిగిచెర్లకు చెందిన అరవింద రెడ్డి రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కు అనుచరుడుగా ఉన్న అరవింద్ రెడ్డి ఇటీవల బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో అధ్యక్షులు జీఎం శేఖర్ తో కలిసి విజయవాడకు వెళ్లిన అరవింద రెడ్డి మంత్రి చాంబర్లో కలిశారు. తనను బిజెపి పార్టీలోకి చేర్చుకున్నందుకు ఆయన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి బిజెపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని అరవింద్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతులందరూ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

**కందులు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి కవిత**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని కంది పంట సాగుచేసిన ప్రతి రైతు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతుధర క్వింట 8000 వేలు రూపాయలుతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది కావున ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకున్న రైతులు అందరు తమ పరిధిలో ఉన్న సచివాలయంలోని రైతుసేవ కేంద్రంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకొని , మండలంలోని వ్యవసాయ అధికారి కూడా ఒకరికి తీసుకొని రావాల్సిందిగా రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వ్యవసాయ గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ఏజెన్సీ వాళ్లకు కొన్ని సూచనలు చేశారు. వచ్చిన ప్రతి స్టాక్ ను స్టాక్ రిజిస్ట్రేషన్ లో తప్పకుండా నమోదు చేయవలిసినదిగా తెలియచేయడమైంది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ నరేష్, ఏజెంట్ శ్రీనివాసులు ,రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం ఎల్లప్పుడూ ఉంటుంది..

**బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు సంకారపు జయశ్రీ .**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఎల్లప్పుడూ సాముచిత స్థానమును కల్పించడం జరుగుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహములో నారా లోకేష్ జన్మదిన వేడుకలు బీసీ సంఘం నాయకులు, మహిళలు పాల్గొని కేకు కట్ చేసి, శుభాకాంక్షలును తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తరము నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పాలనలో నడిపిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా బీసీలలో మహిళలు కూడా ఎంతో సముచిత స్థానం ఇచ్చి గుర్తింపు తేవడం ఒక టిడిపి పార్టీకే దక్కిందని తెలిపారు. ఆనవాయితీగా బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యతను బట్టి రాష్ట్రంలోని బీసీలు కూడా టిడిపి పార్టీకు, మనుగడకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీలకు గౌరవము, అక్కున చేర్చుకోవడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. నారా లోకేష్ మరిన్ని పదవులను పొందుతూ భవిష్యత్ తరాలకు కూడా బీసీలకు మంచి స్థానాన్ని ఇవ్వాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి.



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ భారతదేశానికి సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు గురించి, భారత స్వతంత్ర సంగ్రామంలో వాళ్ళ యొక్క ముఖ్య పాత్ర గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. తదనంతరం సుభాష్ చంద్రబోస్ కు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ సెల్యూట్ చేసి నివాళులర్పించడం జరిగింది. పిల్లలకు సుభాష్ చంద్రబోస్ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు

# మన పరిటాల రవీంద్ర...

**-టిడిపి యువ నాయకుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకుడు రవీంద్ర అని రామగిరి మండలం టీడీపీ యువ నాయకుడు వద్దే సుబ్బు పేర్కొన్నారు. నేడు మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిద్దామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వద్దే సుబ్బు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర అంటే మరణం లేని మహారాజు చరిత్ర మరువని మహనీయుడు మన పరిటాల రవీంద్ర అని పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి ప్రజల కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించిన మహోన్నత వ్యక్తి పరిటాల రవీంద్ర వర్ధంతి అని, బడుగు బలహీనుల కోసం పోరాటం చేసిన ప్రజా నాయకుడికి ఘనంగా నివాళులు అర్పిద్దాము అని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర అంటే ఒక వ్యక్తి కాదు... ఒక ఉద్యమం ...ఒక శక్తి.. ఒక చరిత్ర అని, అలాంటి మహానేత వర్ధంతి సందర్భంగా మండలంలోని పరిటాల అభిమానులు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు అందరు వచ్చి ఈ వేడుకలను విజయవంతం చేయాలని టిడిపి యువ నాయకుడు వద్దే సుబ్బు పిలుపునిచ్చారు.

# చిరుత దాడి.. నాలుగు పశువులు మృతి

**చిరుత దాడులతో రైతుకు తీరని నష్టం**
**ఫారెస్ట్ శాఖ నిర్లక్ష్యంపై రైతుల ఆందోళన**




**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ములకనూరు గ్రామానికి చెందిన రైతు ఆర్య నారాయణకు వరుసగా చిరుత దాడులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. మొన్న రాత్రి మరో దూడను చిరుత చంపగా, గతంలో ఇదే రైతుకు చెందిన రెండు ఆవులను కూడా చిరుత దాడి చేసి హతమార్చిన ఘటనలు ఉన్నాయి. వరుస ఘటనలతో రైతు తీవ్ర ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయాడు. చిరుత దాడులు కొనసాగుతున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు స్పందించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిరుతను పట్టుకుని మరొక అటవీ ప్రాంతానికి తరలించాలని రైతులు కోరుతున్నా, "పై అధికారుల ఆదేశాలు లేవు" అంటూ స్థానిక అధికారులు చేతులు దులుపుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఒకవైపు పంటలు, మరోవైపు పశువులు కోల్పోతూ రైతు ఇలా నష్టపోతూనే ఉండాలా అంటూ ప్రశ్నిస్తున్నారు. మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే అటవీ శాఖ తక్షణమే స్పందించి చిరుతను బంధించి సురక్షిత ప్రాంతానికి తరలించాలి అని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అటవీ శాఖ నిర్లక్ష్యం కొనసాగితే రైతులు ఆందోళనకు దిగే అవకాశముందని ములకనూరు గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# తాడిమర్రిలో అంబరాన్నంటిన లోకేష్ జన్మదిన వేడుకలు

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** తెలుగుదేశం పార్టీ యువనేత, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిమర్రి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు వేడుకలను పండగలా నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, భారీ కేక్‌ను కట్ చేశారు. "జై లోకేష్.. జోహార్ ఎన్టీఆర్" అంటూ చేసిన నినాదాలతో పరిసరాలు మారుమోగాయి. లోకేష్ క్షేమంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ స్థానిక దేవాలయాల్లో పార్టీ మండల ఉత్తమ కార్యకర్త ముంటి మడుగు వినోద్ కుమార్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. "యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న లోకేష్, నేడు మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో, యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఆయనే దిక్సూచి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుచి రామోహన్ , ఇతర ముఖ్య నాయకులు, తెదేపా శ్రేణులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# రథసప్తమికి ముస్తాబవుతున్న బూదగవి సూర్య దేవాలయం

**మాఘ శుద్ధ షష్ఠి 2026 జనవరి 24 నుంచి 25వ తేదీ వరకు రథసప్తమి వేడుకలు**
**జనవరి 25వ తేదీన ఛాయా, ఉషా సూర్యనారాయణ స్వామి కళ్యాణోత్సవం**







**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండలంలోని బూదగవి సూర్య దేవాలయం రథసప్తమి వేడుకలకు ముస్తాబవుతోంది. ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంతరామశర్మ ఆదేశాల మేరకు శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చత్ర గుడి చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్, సేవా సమితి సభ్యులు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భక్తుల సహకారంతో ఆలయంలో ఇది వరకే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్రాల తో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి సూర్యనారాయణ స్వామి దర్శనార్థం వచ్చిన భక్త జనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. వేలాదిగా తరలివచ్చే భక్తజన రద్దీ నియంత్రణకు ఆలయ ముఖ ద్వారం వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పుడిప్పుడే వేసవి ఎండలు తీవ్రమవడంతో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, షామియానాలు ఆలయ ప్రాంగణంలో సిద్ధం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిత్యుని దర్శనార్థం వచ్చిన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ, తాగునీటి వసతి ప్రతిఏటా ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. రెండు రోజుల రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా జనవరి 24వ తేదీ శనివారం కలశస్థాపన, మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, మూల మంత్ర హోమాలు, మంత్రపుష్పం, అష్టావధాన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 25వ తేదీ ఆదివారం రథసప్తమి రోజు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు షోడ శోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శత క్షీర కుంభాభిషేకం, సూర్యునికి మహా సౌర పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళహారతి, ఛాయా ఉష సమేత సూర్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవం జరగనున్నాయి. అనంతరం మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, ఆయుష్య, రుద్ర స్వాహాకార, మహాసౌర పూర్వక, అరుణ, దుర్గా హోమాలు నిర్వహించనున్నారు.

**ఆలయ నిర్మాణ విశిష్టత :** ఈ దేవస్థానం నిర్మాణం మూడు రాళ్ల చేత నిర్మించబడి ఉండటం ప్రత్యేకమైన విశిష్టతతో కూడిన దేవాలయం. ఇక్కడ శ్రీ సూర్యనారాయణ స్వామి ప్రతిరోజు మూడు రూపాలలో దర్శనమిస్తారు. ఉదయం బ్రహ్మ రూపం, మధ్యాహ్నం మహేశ్వరుడు, సాయంత్రం స్వయం విష్ణు రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని ప్రతీతి. భూ మండలంలో కొలువైన ముక్కోటి దేవతామూర్తులలో ఏ దేవుణ్ణి అయినా మనం వివిధ రకాలుగా శిలా రూపంలో, లేదంటే విగ్రహ రూపంలో పూజిస్తాము. కానీ మనకు ప్రత్యక్షముగా కనిపించే ఏకైక దైవం శ్రీ సూర్యనారాయణ మూర్తియే

# ప్రజాస్వామ్యానికి ఓటే రక్షణ:

**తాడిమర్రిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**




**తాడిమర్రి, మేజర్ న్యూస్ :**- దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని, ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ధర్మవరం ఆర్?డీఓ మధు పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడిమర్రి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్?డీఓ గారు స్థానిక అధికారులు, ప్రజలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్?డీఓ మధు మాట్లాడుతూ, యువత 18 ఏళ్లు నిండగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి తహశీల్దార్, భాస్కర్ రెడ్డి , మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు పరిటాల రవీంద్ర వర్ధంతికి తరలి రండి



**తాడిమర్రి మేజర్ న్యూస్ ;**- ఉమ్మడి అనంతపురం జిల్లా ఆపద్బాంధవుడిగా, రాయలసీమ రారాజుగా, బడుగు-- బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక జెండా కట్ట వద్ద ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కుచి రాము తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, క్లస్టర్ యూనిట్ ప్రతినిధులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పరిటాల రవీంద్ర గారి సేవలను స్మరించుకొని ఘన నివాళులు అర్పించాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తప్పనిసరిగా హాజరై తమ అభిమాన నాయకుడికి నివాళులర్పించాలని మండల కన్వీనర్ కూచి రాము విజ్ఞప్తి చేశారు.

# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా రికార్డు సమయంలో 40 టీఎంసీ.ల నీటిని తరలించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు సీఎం.ను కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో మల్యాల నుంచి జీడిపల్లి దాకా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచడం వల్లే 190రోజుల్లో 40 టీఎంసీ.ల నీటిని తరలించడం సాధ్యపడిందని కేశవ్, కాలవ సీఎం. దృష్టికి తెచ్చారు. హంద్రీ-నీవా నీటిని సద్వినియోగం చేసుకోవాలని, సాధ్యమైనన్ని చెరువులను నింపాలని చంద్రబాబు ఆదేశించారు. భవిష్యత్తులో రాయలసీమకు నీటి సమస్యల్లేకుండా చూస్తామని ఆయన నాయకులకు భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న నాయకుడు నారా లోకేష్

**ప్రజలంతా ఆయనపై విశ్వాసంతో ఉన్నారు.. పరిటాల శ్రీరామ్**
**ధర్మవరంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు**
**సేవా కార్యక్రమాలు, సంబరాలతో సాగిన వేడుకలు**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** వినాశక పాలన నుంచి.. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి కార్యాలయం వద్ద పేదలకు ఉచిత అల్పాహార విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయంలో కూడా పెద్ద ఎత్తున వేడుకలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అన్న క్యాంటీన్ వద్ద పరిటాల శ్రీరామ్ పేదల మధ్య లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. అలాగే రెండు అన్న క్యాంటీన్లలో పేదలకు మిఠాయిలు పంచడంతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒక నాయకుని జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఘనంగా జరుపుకుంటున్నారంటే ఆయన జనంలో ఎంత మంచి పేరు సంపాదించుకున్నారన్నది అర్థమవుతోందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని.. ఆయనతో పాటు కలిసి నడవడానికి రాష్ట్రంలో యువత అంతా సిద్ధంగా ఉందని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్ నియోజవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, సంధ రాఘవ, ఫణి కుమార్ గొట్లూరు శ్రీనివాసులు,, సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, రాంపురం శీన , కొత్తపేట ఆది, జింక పురుషోత్తం, పురుషోత్తం గౌడ్, గుడిపాటి చంద్ర, విజయ్ చౌదరి, భాస్కర్ చౌదరి, జంగం నరసింహులు, అమర సుధాకర్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేసుగాల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# 25న బార్ అసోసియేషన్ భవన్లో ఉచిత మెడికల్ క్యాంప్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రిధి స్కిన్ అండ్ కార్డియాలజీ హాస్పిటల్ ఎం.డి. ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎం.వంశీకృష్ణ ఎం.డి కార్డియాలజీ, ఎం కృష్ణప్ప రిటైర్డ్ జిల్లా జడ్జ్, మాజీ ఏపీ బీసీ కమిషన్ మెంబర్ సహకారంతో అనంతపురం బార్ అసోసియేషన్ తో కలిసి 25న ఉదయం 10:30 గంటల నుండి 2గంటల వరకు బార్ అసోసియేషన్ నూతన భవనంలో డాక్టర్ పర్యవేక్షణలో 2డి ఎకో, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలను ఉచితంగా అందిస్తామని అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హనుమన్న తెలిపారు. ఈ పరీక్షలు చేయించుకోదలిచిన వారు 24న టోకెన్లు జారీ చేయబడును. కావున పరీక్ష చేయించుకోదల్చిన 50 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులు సెల్ 9182681813 నెంబర్కు సంప్రదించి పేరు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి. టోకెన్ తీసుకున్న వారికి మాత్రమే ఆదివారం చేయు హెల్త్ క్యాంపులో పరీక్షలు చేయబడును. కావున న్యాయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు నారా లోకేష్ జన్మ దిన వేడుకలను మండల కన్వీనర్ పాండు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రమాది నారాయణ డిసి చైర్మన్ శేఖర బాలకృష్ణ నారాయణ గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు .

**25న ఆర్ట్స్ కళాశాలలో**

# సామూహిక సూర్య నమస్కారాలు..

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్** ఈనెల 25వ తేదీ ఆదివారం రథసప్తమిని పురస్కరించుకుని వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారములు (108 సార్లు) ఆర్ట్స్ కాలేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్లో నిర్వహించుచున్నాము అని వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కార్యక్రమంలో యోగ అనుబంధ సంస్థలు , యోగ సాధకులు , టీచర్లు , విద్యార్థిని విద్యార్థులు మరియు ఆసక్తి కలిగిన పుర ప్రముఖులు యోగా తెలిసిన వారందరూ వచ్చి పాల్గొని తమకు వీలైనన్ని సూర్య నమస్కారములు చేయవలసిందిగా కోరారు. ఉదయం 5.45 న నుండి 8 గంటల వరకు జరుగును. మీకు వీలైనన్ని సూర్య నమస్కారములు చేయవచ్చును 108 చేయవలెన నిర్బంధము లేదన్నారు.

## జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న డాక్టర్ మండల నాగరాజు



అనంతపురం సిటీ, మేజర్ న్యూస్ : సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, ప్రత్యామ్నాయ వైద్యం, సామాజిక సేవా రంగంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలుస్తున్నారు. మాస్టర్ ప్రాక్టీషనర్ ఆఫ్ హోలిస్టిక్ అక్యుపంక్చర్ హీలింగ్ అనే విశిష్ట బిరుదుతో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందిన సంస్థ ద్వారా అవార్డును మండల నాగరాజు అందుకున్నారు. అక్యుపంక్చర్?లో డిప్లొమా తో ప్రారంభించి, ఆయన ఆక్యుప్రెషర్ మరియు మాగ్నెటిక్ థెరపీ, ఆయుర్వేద పంచకర్మ, యోగా శిక్షణ, మర్మ థెరపీ, స్పోర్ట్స్, ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపీ, ఆప్టిషియన్ టెక్నాలజీలో సర్టిఫికేషన్లు పొందారు. డాక్టర్ నాగరాజు నిబద్ధత కలిగిన సామాజిక కార్యకర్త తన వైద్యం పద్ధతులు, సామాజిక కార్యక్రమాలు, దార్శనిక నాయకత్వం ద్వారా, స్ఫూర్తినిస్తూ ఎందరో మార్గదర్శకులుగా నిలుస్తున్నాడు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ కార్యక్రమంలో పాలుపంచుకొని వారి చేతుల మీదుగా సరస్వతీ మాత పూజను జరిపి ఈ పవిత్రమైన రోజు విద్యార్థులకు మంచి జరగాలని కోరుకుంటూ, కొత్తగా పాఠశాల చేరే పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి సరస్వతీ దేవి ఆశీర్వాదాలు అందజేయాలని ఆ దేవిని దీప, ధూపాలతో ఎంతో ఘనంగా పూజ కన్నుల విందుగా జరిపించారు. సరస్వతీ పూజ చేయడం వల్ల మనసు ఏకాగ్రతతో ఉంటుందని, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయడం వల్ల త్వరగా పురోగమిస్తారని ఈ సందర్భంగా అందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ పూజలో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులు పాల్గొని ఆ తల్లి దీవెనలు అందుకున్నారు. ఈ ప్రత్యేక పర్వదినాన ఆ సరస్వతి దేవి బ్రహ్మ దేవుని నోటి నుండి పుట్టిందని, ఈ



లోకానికి ఒక శబ్దం ఇచ్చిందని తెలియజేశారు. సరస్వతి దేవికి ఇష్టమైన నైవేద్యాలు మంత్ర పఠనం చేసి, ఆ సరస్వతి దేవి అనుగ్రహం అందరి మీద ఉండాలని ప్రార్థించారు. ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు అక్షరాభ్యాసం చేసి, చివరిలో ఆ సరస్వతి దేవి కటాక్షం అందరి మీద ఉండాలని కోరుతూ పూలు, ఫలాలు టెంకాయలు అర్పించి తీర్థప్రసాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## హంద్రీ-నీవా జలాల తరలింపులో రికార్డు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాయలసీమ జిల్లాలకు ఎన్టీఆర్ వరప్రసాదితమైన హంద్రీ–నీవా సుజల స్రవంతి ద్వారా ఇప్పటికే 40టీఎంసీ.ల మైలురాయిని అధిగమించడం హర్షణీయమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మల్యాల నుంచి జీడిపల్లి దాకా ప్రధాన కాలువను గత ఏడాది సీఎం. చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విస్తరించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. హంద్రీ–నీవా ప్రధాన కాలువకు మల్యాల వద్ద గత ఏడాది జూలై 17న స్వయంగా సీఎం. చంద్రబాబు నీటిని విడుదల చేశారన్నారు. ఈనెల 22నాటికి కేవలం 190రోజుల్లో మొత్తం 40.109 టి.ఎం.సి.ల నీటిని తెచ్చుకోగలిగామన్నారు. గతంలో 2019–20మధ్యన ఈకాలువలో 40 టీఎంసీ.లను తరలించడానికి 265రోజుల సమయం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరే నాటికి ప్రధాన కాలువ ద్వారా రెండువేల క్యూసెక్కులకు మించి నీరు వచ్చేది కాదన్నారు. హంద్రీ–నీవాను విస్తరించాలన్న పట్టుదలతో చంద్రబాబు సుమారు మూడు వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారన్నారు. అందువల్లే రికార్డు సమయంలో ఈ ఏడాది అంచనాలను మించి నీటిని తెచ్చుకోగలిగామని కాలవ అభిప్రాయపడ్డారు. నీటి సీజను ముగిసే నాటికి మార్చి 6వ తేది లోగా 50టీఎంసీ.ల నీటిని తరలించాలన్న ప్రణాళికతో చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాయలసీమకు అడుగడుగునా అన్యాయం చేసి, సీమ భవిష్యత్తును నాశనం చేసిన వై.ఎస్. జగన్ రెడ్డి బృందం ఇప్పుడు కూడా కొత్త రాజకీయ కుట్రలకు తెర లేపుతోందని కాలవ తీవ్రంగా విమర్శించారు. ఐదేళ్ల జగన్ పాలనలో అడుగు కూడా ముందుకు సాగని రాయలసీమ ప్రాజెక్టులపై ఏడాదిన్నర కాలంలో రూ. 8వేల కోట్లు ఖర్చు చేయడం ద్వారా చంద్రబాబు సీమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుతున్నారని ఎమ్మెల్యే కాలవ కొనియాడారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మాని చిత్తశుద్ధితో చంద్రబాబు సీమకు చేస్తున్న మేళ్లను కళ్లారా చూడాలని హితవు పలికారు.

## అనుమతులు లేని ఎడ్యుకేషనల్ సొసైటీలపై కేసులు నమోదు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ ఉపకులపతి కి వినతి



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ప్రైవేట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కన్సల్టెన్సీ ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న వారి పైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో జేఎన్టీయూ వైస్ చాన్సలర్ ఆచార్య సుదర్శన్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండా అనంతపురం నగరంలో కొంతమంది ప్రైవేట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఏర్పాటు చేసుకొని ఇంజనీరింగ్ డిప్లమో పాలిటెక్నిక్ సీట్లు విద్యార్థులకు వారికి నచ్చిన కళాశాలలో అప్లై చేసి సీట్లు ఇప్పిస్తామని 2000, 3000 రూపాయలు తల్లిదండ్రుల నుంచి కట్టించుకొని సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యులతో లోపాయికర ఒప్పందం చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇష్టం లేక పోయినప్పటికీ ఆ కళాశాల బాగుంటుందని మాయ మాటలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి సర్టిఫికెట్లు తీసుకొని వారికే అనుకూలంగా ఉన్న కళాశాలకు అడ్మిషన్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు తీసుకునే హక్కు ఎవరికీ కూడా లేదు కానీ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నగరంలో దాదాపు 20 నుంచి 30 మంది దాకా ఉన్నారు. వీరు విద్యార్థులను కళాశాలకు చేర్పించిన తరువాత విద్యార్థులకు ఆ కళాశాలలో ఉండడం ఇష్టం లేకపోతే సర్టిఫికెట్లు తిరిగి ఇప్పించాలని కన్సల్టెన్సీ వారిని అడిగితే రెస్పాండ్ కావడం లేదని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యులు మాత్రం నాలుగు సంవత్సరాల ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకువెళ్లండని తెలియజేస్తున్నారు. ఇలాంటి ప్రైవేట్ కన్సల్టెన్సీల వలన చాలామంది విద్యార్థిని విద్యార్థులు మోసపోతున్నారు. ఈ మోసాల భారీ నుండి తక్షణమే విద్యార్థులను కాపాడాలని తెలియజేశారు. విద్యార్థులు మోసం చేస్తున్న కన్సల్టెన్సిల్ యాజమాన్యాలపై కేసులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కన్సల్టెన్సీ లపై త్వరలో జిల్లా పోలీస్ అధికారులను కలిసి విద్యార్థుల సమస్యలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు సాయి అర్విండ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి గుత్తలు వేయండి..

### రెవెన్యూ ఆదాయం పొందండి..

ఎమ్మెల్యేకు, మున్సిపల్ కమిషనర్ కు మొర పెట్టుకున్న శ్రీ శ్రీ నగర్ వాసులు

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని 49 వ డివిజన్ లో ఉన్న శ్రీ శ్రీ నగర్ కాలనీలో నివసిస్తున్న 175 కుటుంబాల వారికి ఇంటి పన్నులు వేసి మున్సిపాలిటీకి రెవెన్యూ ఆదాయం పొందాలని ఈరోజు మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ నగర పాలక పరిధిలో ఉన్న శ్రీ శ్రీ నగర్ లో గత 20 సంవత్సరాలుగా పేదలు నివసిస్తున్నారని గత ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ అక్కడ నివసిస్తున్న వారికి ఇంటి పన్నులు , డోర్ నెంబర్ వేయడం లో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంటి గుత్తలు వేయడంతో మున్సిపాలిటీకి రెవెన్యూ ఆదాయం వస్తుందని కావున గుత్త వేయాలని పలు మార్లు మున్సిపల్ అధికారులకు, పాలకులకు విన్నవించుకున్న వారి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉండడంతో శుక్రవారం ధర్నా చేయాల్సి వచ్చిందని తెలిపారు. రెండు నెలల క్రితం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా శ్రీ శ్రీ నగర్ వాసులు లకు గుత్తలు వేయాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ముట్టడించామని, గత నెల రోజుల క్రితం కాలనీ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే గారికి సమస్యను పరిష్కరించాలని కోరామని, కానీ ఈ సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. ఇప్పటికైనా శ్రీ శ్రీ నగర్ లో నివసిస్తున్న వారికి ఇంటి గుత్తలు వేసి వారికి వచ్చే సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్ ,వలీ, ఇర్ఫాన్ శ్రీశ్రీనగర్‌కాలనీ వాసులు కుమార్ ,రాఘవ,జైతున్ భీ, లక్ష్మీదేవి, బువ్వమ్మ, ఓబులమ్మ, గోవింద్, వెంకటేష్, శంషాద్, రియాజ్, నరసింహ పాల్గొన్నారు.



వసంత పంచమి సందర్భంగా హెచ్.ఎల్.సి కెనాల్ వద్దనున్న శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ ఆధ్వర్యంలో పండితులు పుబ్బ రాజు విజయ్ కుమార్ అక్షరాభ్యాసం చేయించారు.

## రాధాస్వామి పాఠశాలలో ఘనంగా అక్షరభ్యాస కార్యక్రమం.

కుందుర్పి( మేజర్ న్యూస్) మండల కేంద్రంలో కుందుర్తిలో శ్రీ రాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కన్నులపండుగ నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి రోజున నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రాధాస్వామి విద్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సుశీలరాజు అధ్యక్షతన కన్నులపండుగనిర్వహించారు.వేద పండితులు కార్తీకశాస్త్రి ఆధ్వర్యంలో సరస్వతిదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.పలువురు విద్యార్థులు అడ్మిషన్లను పొందారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రంగనాయకులు,దిలీప్ కుమార్,హనుమంతరాయుడు,హరిత,ప్రతిభ,ఉమాదేవి మీనాక్షి,వీరాదేవి,కేరళ ఉపాధ్యాయులు ప్రణీత డయల్,సైనిడయల్ విద్యార్థి, విద్యార్థులు వారి తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు




కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పరస్పరం ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు, లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మారుతి, సింగల్ విండో అధ్యక్షులు బాబయ్య, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, బిల్లే ప్రభాకర్ టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక

### స్వచ్ఛ కార్మికు లతో కేక్ కట్ చేయించిన దేశం నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్య ఐటి, మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను మండలంకేంద్రంలోని సత్తమ్మ దేవాలయంలో శుక్రవారం పూజలు నిర్వహించి, అమ్మవారికి పూలమాలలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్, తెలుగు ప్రజల సంక్షేమమే పరమ విధిగా భావించి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తూ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యో తి భవిష్యత్ ముఖ్య మంత్రి ఆంధ్రప్రదేశ్ ఐటి మానవ వనరుల విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు అన్నారు. అనునిత్యం ప్రజల కోసం పరితపించే ఏకైక నాయకుడు సామాన్య కార్యకర్తల నుంచి ఎమ్మెల్యే ఎంపీ మంత్రి స్థాయి వ్యక్తులు కూడా సమాన మనే భావించే యువ నాయకుడని, ఆంధ్రప్ర దేశ్ అభివృద్ధి కోసం పరితపిస్తూ పెట్టుబడులే లక్ష్యంగా దేశ విదేశాల్లో తిరుగుతూ వందలాది కంపెనీలు తీసుకొచ్చిన ఘనత కేవలం లోకేష్ బాబుకు మాత్రమే దక్కు తుందని కొనియా డారు. రాజకీయాలను అందిపుచ్చుకొని రాష్ట్రాన్నిదేశంలోప్రథమ స్థానంలో నిలిపే ఏకైక నాయకుడన్నారు. కార్యకర్త అధినేతని భావించి కార్యకర్తలు, మంత్రిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు.కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గం తెదేపా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశాయి కోట్ల మంజూ రెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి, పుల్ల రవీంద్ర, జిల్లా కార్యదర్శి అబ్బా స్ ఖాన్, పి. ప్రతాప్, కె బయారెడ్డి, అరవింద్ బాబు,సతీష్ కుమార్, డి సురేందర్ రెడ్డి, పి.ప్రకాష్, డి హనుమంత రెడ్డి,ఎస్ డి గంగరాజు, పాపారాయుడు, జనసేన మండల కన్వీనర్ బడిశం మహేష్, నాగేంద్ర, అనిల్ కుమార్, అగ్గిరాముడు, రామచంద్ర, స్వచ్ఛ భారత్, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



## పయ్యావుల కాలనీలో రూ.8లక్షల నిధులతో పైపులైను పనులు

### కాలనీవాసులకు పరిష్కారమైన తాగునీటి సమస్య



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎంతోకాలంగా తాగునీరు అందుబాటులో లేక తీవ్రమైన అవస్థలు పడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో నూతన పైపులైన్ పనులకు నిధులు మంజూరు కావడంతో సమస్య పరిష్కారమైందని పయ్యావుల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు అధికారులతో కలిసి శుక్రవారం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.8లక్షల నిధులతో పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ప్యారమ్ కేశవ, వార్డు సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కాలనీలో సుమారు 400 గృహాలు నిర్మించుకొని ప్రజలు జీవిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని గత ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. కాలనీవాసులు తాగునీటి సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి, పైపులైను పనులకు రూ.8లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బళ్లారి రహదారి కొలిమి సర్కిల్ నుంచి పయ్యావుల కాలనీ 1 వరకు జెసిబి ద్వారా పైపులైను పనులు ప్రారంభించినట్లు తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు కాలనీ వాసులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వడ్డేలాలు స్వామి, ఫోటో మల్లి, ఎం ఎర్రి స్వామి, ఎరుకుల ఈరన్న, కుమ్మర నాగరాజు, వడ్డే గోవిందు, కాంట్రాక్టర్ వడ్డే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి




గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్ పట్టణంలోని సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల యొక్క ఫీజుల దోపిడీలను అరికట్టాలనీ, అదేవిధంగా గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు ఒక్క కళాశాలలో కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవనీ తెలిపారు. అదే విధంగా బిల్డింగులు కూడా సరిగ్గా లేవని మండిపడ్డారు. అంతేకాకుండా విద్యార్థుల దగ్గర విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలు చేస్తూ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతోందనీ అన్నారు. గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం ఇస్తున్న కాసులకు కక్కుతి పడుతున అనంతపురం జిల్లా ఆర్ఐవో ఒక్కసారి కూడా గుంతకల్ పట్టణానికి వచ్చి కార్పొరేట్ ప్రైవేటు కళాశాలను విజిట్ చేయ లేదని మండిపడ్డారు. కావున తక్షణమే ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ట్రెజరర్ బి.రోహిత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆర్.మధు, నియోజకవర్గ నాయకులు రాజేష్, పవన్, జగన్, సాయి, ప్రదీప్, హేమంత్, సురేష్ ,వినయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాంపురం సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య




కంబదూరు, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న రాంపురం సర్పంచ్ ను మాజీ ఎంపీ తలారి రంగయ్య పరామర్శించారు. మండల పరిధిలోని రాంపురం గ్రామ సర్పంచ్ చెన్నప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ సర్పంచ్ చెన్నప్ప అనారోగ్యంతో బాధపడడం మా అందరికీ బాధాకరమని, పార్టీ కోసం ప్రతి కార్యక్రమంలో చెన్నప్ప చురుగ్గా పాల్గొంటున్నారని మాజీ ఎంపీ పేర్కొన్నారు. చెన్నప్ప మెరుగైన వైద్యం కోసం సహాయ సహకారాలు అందిస్తానని, వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా కల్పించారు.

## ఘనంగా సన్ రైజర్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస వేడుక

### వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

### చిన్నారులకు ఉచితంగా పలకలు, పూజాసామాగ్రి అందజేత

### చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన అర్చకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి ( శ్రీ పంచమి )ని పురస్కరించుకొని ఘనంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమ వేడుకను నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పాల్గొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని అర్చకులు రాంబాబు స్వామి, కరెస్పాండంట్, చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ మాఘ శుద్ధ పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తారని, వసంత పంచమి రోజు విద్యాధిదేవతయిన శ్రీ సరస్వతీ మాత జన్మించిన రోజు కావడంతో విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, మేధాశక్తి, పెంపొంది చక్కటి విద్యావంతులు కాగలరని నమ్మకం. మాఘశుద్ధ పంచమి నాడు పరమమైన చైతన్యాన్ని సరస్వతీదేవిగా ఆరాధించే సాంప్రదాయం మనకు ఋషి సంస్కృతి ద్వారా అందజేయబడిందని, సర్వ జగత్తుకి కారణమైన ఆ పరమేశ్వర చైతన్యాన్ని వారు సర్వవిద్యా స్వరూపిణిగా దర్శించారు, వారి దర్శనమే మనకు జ్ఞానం, ఈ పంచమినే శ్రీ పంచమిగా వసంత పంచమిగా వ్యవహరిస్తారని విశిష్టత వివరించారు. ఈ విశిష్టమైన రోజున ప్రతి సంవత్సరం సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం సరస్వతీ పూజ నిర్వహించి చిన్నారులకు అర్చకుల చేత ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమం చేయిస్తున్నామని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం చిన్నారులకు ఉచితంగా పలకలు, పూజాసామాగ్రి అందించారు. అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, ఆశీర్వాదం అందించారు. చిన్నారులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరెస్పాండంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, నాగవేణి, రషీద, ఎర్రిస్వామి, మమత, నవీన, మాలశ్రీ, శిరీష, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లోకోజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యా దేవి సరస్వతి అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పుష్పార్చన చేసి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ప్రధానోపాధ్యాయులు శివశంకర్ మాట్లాడుతూ వసంత పంచమి విద్యకు, జ్ఞానానికి ప్రతీకగా నిలిచే పవిత్ర దినమని పేర్కొన్నారు. విద్య తోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, సమాజాభివృద్ధికి విద్యార్థులు శక్తివంతమైన భవిష్యత్తుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## విద్యార్థుల నడుమ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు బుక్కులు, పెన్నులు పంపిణీ చేసిన కూటమి నేతలు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి, యువగళం అధినేత నారాలోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సోమందేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం లోకేష్ జన్మదిన వేడుకలను కన్వీనర్ నడింపల్లి వెంకటేష్, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ సమక్షంలో విద్యార్థులకు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని మంచి ఆహారం,నాణ్యమైన యూనిఫారం,బూట్లు,బెల్టు అందించిన ఘనత మంత్రి లోకేష్ ది అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మీ అమ్మనాన్న కలలను నిజం చేయాలని,మీ పాఠశాలకు, మీ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. అనంతరం ఉర్దూ పాఠశాలలో విద్యా ర్థులకు బుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, భానుకీర్తి,చాకార్లపల్లి శ్రీరాములు,పందిపర్తి శ్రీనివాసరెడి,జనసేన అధ్యక్షుడు జాబిఉల్లా, శివప్ప, అనసూయ, శ్రీదేవి,ఉప్పర బాబయ్య, గట్టు మహేంద్ర, ఇర్ఫాన్,మాజేచెరువు సర్పంచ్ నరసింహ, రంగేపల్లి నాగరాజు, పెద్దకొడిపల్లి పూజారి మురళి,ప్రకాష్, పరంధామ, మద్దిలేటి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి : మనోహర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భావి భారత పౌరులైన ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు, సమాజంలో ఉన్నత స్థాయి చేరుకోవడానికి ఉన్నత చదువు, క్రమశిక్షణ శిక్షణ సంకల్ప బలము కలిగి ఉండాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. మానవ వనరులు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినీలకు మనోహర్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మనోహర్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదల సైతం ఉన్నత చదువు ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి, విద్యార్థుల పురోభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక పరికరాలు వసతులు, సౌకర్యాలు, శిక్షణ పొందిన ఉపాధ్యా యులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందన్నారు. చదువుకు పేదరికం అడ్డుకారాదని ఆలోచనతో ఇంటిలో ఒకటి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం పేరిట ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహా రం, దుస్తులు, పుస్తకాలు, పరికరాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తు న్న ఈ సదవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపా ధ్యాయులు టిడిపి నాయకులు దొరిగల్లు శివయ్య, నారాయణ స్వామి, అశోక్, ఉత్తమ నాయుడు, ఆనంద్, రాధమ్మ, చికెన్ తిరుపాల్, పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర యువగళం రథ సారధి, ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు నారా లోకేష్ పెద్దపీట వేస్తూ ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపి యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉండటంతో రాష్ట్ర వ్యాప్తంగా యువత నారా లోకేష్ గారికి ప్రశంసలు కురిపిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబ్బీర్, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టిడిపి సీనియర్ నాయకులు





## కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ అంటూ నినాదాలు

### ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 నుండి 24 వరకు తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచి, ఒక పాదయాత్రతో పార్టీకి పున ప్రాణం పోసి 23 స్థానాల నుంచి 164 స్థానాలతో ఘనవిజయం సాధించామని అన్నారు. విద్యా ఐటీ శాఖ మంత్రిగా ఎన్నడూ లేని విధంగా గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారనీ, హైస్కూల్ వరకే పరిమితం ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన సన్న బియ్యంతో శ్రీ డొక్కా సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్న భోజనాన్ని అమలు చేశారనీ తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం వర్తింపజేశారనీ, మంత్రిగా అహర్నిశలు శ్రమించి లక్షల కోట్ల రూపాయల తో పెట్టుబడేలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారనీ పేర్కొన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా శ్రమిస్తున్నారని, రాబోయే రోజుల్లో మన రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. ఇది నా ఒక్క మాట కాదు రాష్ట్రం మొత్తంలో ఉన్న నాయకులు మరియు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మనసులో మాటఅని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంచుకుని 90000 మెజారిటీతో గెలుపొందిన నాయకుడు నారా లోకేష్ అని, ముందు ముందు మరిన్ని గొప్ప గొప్ప విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటూ రాష్ట్ర భవిష్యత్తు, రాజకీయ భవిష్యత్తు అయిన నారా లోకేష్ కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు అని అన్నారు. టిఎన?స?ఫ్ ఆధ్వర్యంలో భారీ కేకును ఏర్పాటుచేసి కట్ చేస్తూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిఎన?స?ఫ్ సంఘం నాయకులు, అభిమాన సంఘం నాయకులు, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐటీ శాఖ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శుక్రవారం స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు, బెదిరింపులకు పాల్పడిన, ఎదురొడ్డి నిలిచిన నేత నారా లోకేష్ అన్నారు. ఎన్నికల సమయంలో గత వైకాపా పాలకుల పాల్పడిన అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా గల యువతి యువకులు లో చైతన్యం తేవడానికి యువగళం పేరిట పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నారని, పాలనాదక్షుడుగా గుర్తింపు పొందిన చంద్రబాబుకు తగు వారసునిగా ప్రజలలో గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, కోట్ల బాబి, వినోద్, అశ్వర్థరెడ్డి, రాళ్ల అనంతపురం గోపాల్ రెడ్డి, సంకేపల్లి మాజీ సర్పంచ్ రమేష్, దొరిగల్లు శివయ్య, తిరుపాల్, పలు గ్రామాల చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్వేయర్ సురేంద్ర, కుమార్ రెడ్డి,పుట్టపర్తి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్, డీలర్లు పెద్దక భాస్కర్ రెడ్డి, నంజిరెడ్డి, రాజారెడ్డి, ఈశ్వరప్ప, ఓ. బాలు, వెంకట రమణ, ఇడగుట్ట రామప్ప, మురళి స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజులు, టిడిపి నాయకులు దొనకొండ రమణప్ప గిరి వర్ధన్ రెడ్డి,పెద్ద వెంకటరెడ్డి, బజంత్రి మూర్తి, డైమండ్ అంజి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శు క్రవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ లు ఓటు హక్కులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు దినోత్సవ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ విద్యావంతులైన వారి సూచనల మేరకు మంచి వ్యక్తిత్వంతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ విఆర్వోలు నాగరాణి, దీపిక, ఇనాయతుల్లా, వెంకటనారాయణ, ప్రభంజన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కే.మహేష్ ఆధ్వర్యంలో సరస్వతి అమ్మవారికి అభిషేకం చేసి, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వసంత పంచమి ప్రతి సంవత్సరం మార్గశుద్ధ పంచమి రోజున జరుపుకుంటారని, దీనిని శ్రీ పంచమి అని కూడా అంటారని, ముఖ్యంగా ఈ మహా పంచమి రోజున సరస్వతీ దేవి జన్మించిన రోజని వారు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసన కార్యక్రమం నిర్వ హించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రేమ్ కుమార్, అబ్దుల్ అజీజ్,మన్సూర్ అలీ, మహమ్మద్ అలీ, రెడ్డి రాణి, శివకామేశ్వరి, నాగరత్నమ్మ, సుజాత, ఆయేషా, లీలావతి, కళ్యాణి, అశ్విని మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో త్రాగునీటి సమస్యకు పరిష్కారం

### - సర్పంచ్ జయరామ్ చౌదరి



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని ఎన్ అనుమాపురం గ్రామము నందు గత పది సంవత్సరం నుండి త్రాగునీటికి సమస్యగానే ఉండేది రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు చొరవతో హనుమాపురంలో పైప్?లైన్ మరమ్మత్తులకు 15లక్షల రూపా యల నిధులు మంజూరు చేశారు దీంతో గ్రామానికి శాశ్వతంగా పైప్?లైన్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయరాం చౌదరి నేరుగా మరమ్మత్తులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో పైప్?లైన్ మరమ్మత్తులకు 15 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. గురువారం నుంచి అధికారులు పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. తరచూ పైప్?లైన్ పగిలిపోవడం వల్ల, ముఖ్యంగా వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు సర్పంచ్ జయరాం చౌదరి పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. జయరాం చౌదరి వెనుక తెలుగుదేశం పార్టీ నాయకులు శరబన్నగౌడ ఉన్నారు.

## ఇంటి పట్టాల కోసం స్థలం పరిశీలించిన తహశీల్దార్



కనేకల్, మేనేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 40.41లో ప్రభుత్వ ఆదేశముల మేరకు కణేకల్లు గ్రామంలో అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు ప్రభుత్వ స్థలము ను తహశీల్దార్ బ్రహ్మయ్య శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ 40.41 సర్వే నంబర్లు స్థలం ఎంత ఉంది ఎంత విస్తీర్ణంలో ఖాళీ ఉంది అని పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపనట్లు ఆయన తెలిపారు. పై అధికారులు ఆదేశాల మేరకే అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్రప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ రాజు, లాలెప్ప, బీటీ రమేష్, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## నూతిమడుగు శ్రీ చైతన్య ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని నూతిమడుగు గ్రామంలో శ్రీ చైతన్య స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో చుట్టుపక్కన ఉన్న గ్రామ ప్రజల విద్యార్థిని విద్యార్థులు బాసర ఇతర ప్రాంతాలకు వెళ్లలేక ఉన్న తల్లిదండ్రులకు పాఠశాల లోనే పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వారికి అవకాశం కల్పించారు. విద్యార్థులకు వేదపండితుల ఆశీర్వాచనాలు మరియు విద్యార్థులకు పలకపైన అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు కరస్పాండెంట్ గోవర్ధన్, ప్రిన్సిపల్ అనూష మరియు ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన రీ సర్వే డీటీకి సన్మానం



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఈ సర్వే డీపీ లక్ష్మీకాంత్ నాయక్ పర్సిట్ డిప్యూటీ తహశీల్దార్ గా పుట్టపర్తికి బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూలమాలవేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ తహశీల్దార్ సి. మునివేలు, డిప్యూటీ తహశీల్దార్ రఘు, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.







## ఈ నారీలకు శిక్షణ తరగతులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం వెలుగు కార్యాలయంలో సి ఆర్ పి ఈ నారీలకు నాల్గవ రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ-వెలుగు జిల్లా కేంద్ర కార్యాలయం నుండి గంగాధర్ డి పి ఎం - జీవనోపాదులు సి ఆర్ పి లను ఉద్దేశించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలని, అందుకు ఈ నారీలు సి ఆర్ పి లు కృషి చేయాలని చెప్పారు. బ్యాంకు రుణాలు తీసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు ఈ నారీ మరియు సీఆర్పీ వ్యూహం సంస్థాగత నిర్మాణం అన్వెర్-2రాసే విధానం మన డబ్బులు మన లెక్కలు యాప్తో ఈ నారీలు సీఆర్పీలు చేయవలసిన పనులు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు జండర్ హెచ్డి కార్యక్రమాల పట్ల ఈనారి మరియు సిఆర్పిలు చేయవలసిన పనులు శ్రద్ధగా చేయాలన్నారు. సిబిఎఫ్ ఉన్నతి స్త్రీ నిధి బ్యాంకు లోన్స్ తీసుకునే క్రమంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి తీసుకునే చర్యలు పకడ్బందీగా ఉండాలన్నారు. లోన్స్ కొరకు సూక్ష్మ రుణ ప్రణాళికను తయారు చేయు విధానం జీవనోపాదులైన పిఎంఎఫ్?ఇఈ, పీఎంఈజిపి, సీడ్ క్యాపిటల్ కార్యక్రమాలను పరిశీలించారు. హయ్యర్ ఆర్డర్ ఎంటర్ప్రైజెస్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎఫ్ పి ఓ, ఐఎఫ్సి క్లస్టర్ వ్యవసాయ జీవనోపాధి ఉపరంగాలైనటువంటి మునగ సాగు, తేనెటీగల పెంపకము లాంటి కార్యక్రమాలను ఈనారీలకు వివరించారు. ఈ నారి మరియు సీఆర్పీల శిక్షణలో పాల్గొని ఈనారీలు సీఆర్పీలు తగిన జాగ్రత్తగలు తీసుకొని పనిచేయాలని సూచించారు. యాప్ పనిచేసేటప్పుడు సభ్యులు సక్రమంగా ఉండేలా సమావేశాలు సక్రమంగా జరిగేలా పొదుపులు సక్రమంగా బ్యాంకులో చెల్లించే విధంగా తగిన సూచనలు సంఘ సభ్యులకు తెలియజేయాలని జి గంగాధర్ డి పి ఎం జీవనోపాదులు తెలియజేశారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా లోన్స్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు, సీసీలు గోవింద్ తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, తిప్పే స్వామి, ఎర్రి స్వామి, హోన్నూరు స్వామి పాల్గొన్నారు. మండల సమాఖ్య అధ్యక్షులు వనజమ్మ, కార్యదర్శి నూర్జహ, కోశాధికారి శారదమ్మ పర్యవేక్షణలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీ మండల అధ్యక్షులు వన్నా రెడ్డి నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద తెలుగుదేశం జెండాను ఎగురవేసి అనంతరం కేక్ కట్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వన్నా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా ఉంటూ తాతకు తగ్గ మనవుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన మన నారా లోకేష్ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర కార్పొరేషన్ సభ్యులు ఆనందరాజు, మాజీ ఎంపీపీ కవిట్టు మాబు, పంచాయతీ మెంబర్ నాగభూషణం, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, ఆంధ్ర సొసైటీ బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

### - నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్





ఉరవకొండ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీని ఐదు మండలాల్లో బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసైనికులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తెదేపా, బిజెపి నాయకుల సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్రస్థాయి పార్టీ పిలుపు మేరకు త్వరలో నూతన మండల కమిటీలు, గ్రామస్థాయి కమిటీలు, వార్డు ఇన్చార్జిలను నియమించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూర్, కూడేరు, బెలుగుప్ప మండల కన్వీనర్లు చంద్రశేఖర్, అచ్చనాల కేశవ్, నాగేష్, సుధీర్, జన సైనికులు దేవేంద్ర, రాజేష్, హరి శంకర్ నాయక్, రమేష్, తిలక్, మల్లికార్జున, నీలకంఠ, మణికుమార్, అనిల్, బోగేష్, సోము, ధనుంజయ, భద్ర, రమేష్, భీమా, రమణ, అభి, శేఖర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్ పాఠశాలలో వసంత పంచమి పూజలు





కనేకల్, మేనేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో ఉన్న లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా ఆ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు భారతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. వసంత పంచము సందర్భంగా సరస్వతి పూజ గోమాత పూజ అక్షరాభ్యాసం పూజ నిర్వహించారు. సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ భారతి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సరస్వతి పూజ చేయడం ద్వారా ఆ తల్లి అనుగ్రహంతో చదువు పుష్కలంగా లభిస్తుందన్నారు. కోటి దేవతలు నిలయంగా ఉన్నా గోమాతను పూజించడం వలన సకల పాపముల తొలగి సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మన పూర్వీకుల విశ్వాసమన్నారు.





## ముగిసిన శిక్షణ తరగతులు

బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం ఉంతకల్ గ్రామంలో జిల్లాస్థాయి, గ్రామస్థాయి లో పారిశుద్ధ్య పనితీరు మెరుగుపరచడం పై డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ అభివృద్ధి అధికారుల శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ శిక్షణా తరగతుల చివరి రోజు పాల్గొన్నవారు జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి సౌజన్య, వివిధ మండలాల నుండి పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలు, డిపిఆర్సి సిబ్బంది, అబ్జర్వర్ సత్యవాణి, తహసిల్దార్ మునివేలు, కోఆర్డినేటర్ వరలక్ష్మి, ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, పిడిఓ లు పల్లవి, కృష్ణారావు, రాధాకృష్ణ, శివన్న, మురళి, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



## రసాయనాలు కలిసిన నీరు త్రాగి 38 పొట్టేళ్లు మృతి

### - రూ. 4 లక్షల నష్టం

రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో రసాయనాలు కలిసిన నీరు త్రాగి 38 పొట్టేళ్లు మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన బుల్లె గంగాధర వ్యవసాయం చేస్తూ పొట్టేళ్లు పెంచుకుంటూ జీవనం సాగించేవాడు . గత రెండు నెలల క్రితం 70 జీవాలు కొనుగోలు చేసి వ్యవసాయ క్షేత్రంలో మేపుకుంటూ ఉండేవాడు పొలానికి డ్రిప్పు ద్వారా గురువారం రసాయనక మందులు పిచికారి చేశాడు రసాయనాలు కలిసిన నీరు పూర్తిగా పొలానికి వెళ్ళింది అనుకొని అదే డ్రిప్పులోని నీరు పొట్టేళ్లు తాగడానికి తొట్టెల్లోకి పట్టాడు పొట్టేలు అన్ని నీళ్లు తాగిన తర్వాత ఒక్కొక్కటిగా కింద పడుతూ గిలగిలా కొట్టుకోవడం ప్రారంభించాయి ఈ విషయం కనుగొని రైతు గంగాధర పశు వైద్యులకు సమాచారం అందించారు వెంటనే పశువైద్యులు అక్కడికి చేరుకొని వైద్య చికిత్సలు గొర్రెలకు నిర్వహించారు. విషపు నీరు తాగడంతో 38 పొట్టేళ్లు మృతి చెందాయి ఈ విషయం తెలుసుకొని గ్రామస్తులందరూ బాధితులు గంగాధరని పరామర్శించారు . 38 పొట్టేళ్ళు మృతి చెందడంతో నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని గంగాధర్ తెలిపాడు . ఈ విషయంపై ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు బాధితుడు కోరుతున్నారు .

## సరస్వతి శిశుమందిర్ లో ఘనంగా వసంత పంచమి



రాయదుర్గం, మేజర్ న్యూస్: జ్ఞానం, సంగీతం, కళలు మరియు వాక్కుకు అధిదేవత, చదువులతల్లి అయిన శ్రీ సరస్వతిదేవి జన్మ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో శుక్రవారం వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యక్షులు పోరాళ్ల ధనార్జున ఆధ్వర్యంలో స్వామీజీ ప్రదీప్ ఆనంద మహాస్వాముల ద్వారా 90 మంది చిన్నారులకు తెలంగాణాలోని బాసర శ్రీ సరస్వతి ఆలయం నుండి తెచ్చిన శ్రీగంధంతో సామూహిక అక్షరాభ్యాసం గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు రాజేశ్వరీ, మాతాజీలు చంద్రకళ, కె.మహాదేవి,, పాఠశాల కమిటీ సభ్యులు గంగాధర, తుకారాం, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## గోవిందా గోవిందా..!!

**అంగరంగ వైభవంగా వెంకటేశ్వర బ్రహరథోత్సవం.**

**భక్తులతో కిటకిటలాడిన కుందుర్పి.**

కుందుర్పి (మేజర్ న్యూస్) గోవిందా గోవిందా అంటూ గోవిందనామస్మరణతో దిక్కులు పెక్కుటిల్లేల భక్తులనోట మారుమోగింది.మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రతిసంవత్సరం ఆనవాయితీగా జరిగే శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి.అందులో భాగంగా శుక్రవారం మాఘశుద్ద పంచమి మధ్యాహ్నం బ్రహ్మీ ముహూర్తంలో శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మరథాన్ని భక్తులులాగి వారుమొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు కొంగుబంగారంగా కొలిచే దేవుడు వెంకటేశ్వరస్వామి రథోత్సవంపై అరటిపండ్లు, రంగురంగుల పూలను విసిరి వారి మొక్కు బడులను తీర్చుకున్నారు. ఈకార్యకమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు వెంకటేశ్వరస్వామి రథాన్నిలాగి ప్రత్యేక పూజలు అందుకున్నారు.రాత్రి జరిగిన దులోత్సవంలో భాగంగా శ్రీదేవి,భూదేవి,వెంకటేశ్వరస్వామి సమేత ఉత్సవవిగ్రహాలను స్థానిక దేవాలయం నుండి మార్కెట్, వైయస్సార్ సర్కిల్,బ్యాంక్ సర్కిల్,మీదుగా జమ్మిచెట్టు వరకు ప్రధాన వీధులగుండా రథోత్సవంలో ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా స్థానికదేవాలయాలతో పాటు ప్రధాన వీధులగుండా విరమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో,రంగు,రంగుల పులాతో అందంగా అలంకరించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారుతీశ్వరిరామమూర్తి, ఎంపీపీ కమలనాగరాజు,వైస్ ఎంపీపీ శ్రీలక్ష్మిఅజయ్ బాబు,భీంరెడ్డి,ఎంపిటిసి గంగమ్మ హనుమంత రాయుడు.తాసిల్దారబులేష్, ఎంపీడీవో మాధవి,ఎస్సై మహేష్, లు స్వామివారి ప్రత్యేకపూజలు అందుకున్నారు. కళ్యాణదుర్గం సీఐ నీలకంఠ ఆధ్వర్యంలో ఎస్సైలు నగేష్,మహేష్,లోకేష్ సుమన్ మరియు 45 మంది పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.



## వాలీబాల్ నెట్ కడుతూ కిందకు జారిపడ్డ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి

- ఇనుప చువ్వకు తగిలి.. విద్యార్థి వృషణాల పక్కన రక్తస్రావం
- - జిల్లా సర్వజన ఆస్పత్రికి తరలింపు, చికిత్స అందిస్తున్న వైద్యులు
- విద్యార్థికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలియజేశారు- డిటి డబ్ల్యూఓ
- - ఈ ఘటనలో బుక్కరాయసముద్రం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు మెమో, పిఈటికి షోకజ్ నోటీసులు జారీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వాలీబాల్ ఆట ఆడడానికి.. విద్యార్థి నెట్ కట్టేందుకు.. ఇనుప కడ్డీ ఎక్కుతూ... ప్రమాదవశాత్తు కిందికి జారిపడగా.. కడ్డీ ఇనుప చివ్వకు విద్యార్థి వృషణాల పక్కన తగిలి.. రక్త గాయమైన ఘటన బుక్కరాయసముద్రం మండలం గిరిజన గురుకుల పాఠశాలలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులను పాఠశాల పీఈటి.. సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని క్రీడ మైదానం వాలీబాల్ ఆడేందుకు తీసుకెళ్లారు. ఆ విద్యార్థులలో శింగనమల మండలం నాగుల గుడ్డం తాండకు చెందిన యశ్వంత్ నాయక్ .. గురువారం తన సహ విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడేందుకు వెళ్లారు. అయితే వాలీబాల్ నెట్ కట్టాలని.. పిఈటి చెప్పడంతో.. విద్యార్థి యశ్వంత్ నాయక్ ఇనుప కడ్డీ ఎక్కి.. నెట్ కడుతుండగా.. ప్రమాదవశాత్తు విద్యార్థి కిందికి జారుతున్న సమయంలో.. కడ్డీకి ఉన్న ఇనుప చువ్వ.. విద్యార్థి వృషణాల పక్కన సున్నితమైన చిక్కుకొని.. తీవ్ర రక్తస్రావం అయింది. వెంటనే పిఈటి, పాఠశాల ప్రిన్సిపల్ అర్జే నాయక్ విద్యార్థి యశ్వంత్ నాయక్ ను.. అనంతపురం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అక్కడ విద్యార్థికి చికిత్స అందించారు. అయితే విద్యార్థి వృషణాలకు పక్కన.. సున్నితమైన చోట.. మూడు కుట్లు వేశారు. అయితే విద్యార్థిని అబ్జర్వేషన్ లోనే వైద్యులు ఉంచారు.

**విద్యార్థి పరామర్శించిన డిటి డబ్ల్యూఓ శ్రీనివాసరావు**

జిల్లా సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏడవ తరగతి విద్యార్థి యశ్వంత్ నాయక్ ను డిటిడబ్ల్యుఓ ఎం శ్రీనివాసరావు .. శుక్రవారం పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అయితే గాయం ఎలా అయింది.... ఎవరు చెప్తే నెట్ ఎక్కావు... అనే అంశాలపై విద్యార్థినితో విచారించారు. విద్యార్థి గాయపడిన విషయాన్ని రాష్ట్ర గిరిజన ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి డిటి డబ్ల్యూఓ తీసుకెళ్లారు. విద్యార్థి పిఈటి చెప్పడంతోనే .. వాలీబాల్ నెట్ కట్టడానికి.. ఇనుప కడ్డీ ఎక్కినట్లు చెప్పారని డిటిడబ్ల్యు తెలియజేశారు.

**గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కు మెమో, పిఈటికి షోకాజ్ నోటీస్ జారీ -**

పాఠశాల విద్యార్థి యశ్వంత్ నాయక్ ప్రమాద ఘటనపై.. పర్యవేక్షణ లోపం, పిఈటి కారణమని, ప్రిన్సిపల్ కు మెమో జారీ చేశామని, పిఈ టికి షోకాజ్ నోటీసులు అందజేశామని డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యార్థి యశ్వంత్ నాయక్ కు... భవిష్యత్తులో.. మెరుగైన వైద్యం అందించేందుకు గిరిజన సంక్షేమ శాఖ.. తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించిన డి ఆర్ పి లక్ష్మీదేవి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పనులపై శుక్రవారం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించిన డి ఆర్ పి లక్ష్మీదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తిమ్మాపురం గ్రామపంచాయతీ నందు..ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 సంవత్సరం వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని, ఈ గ్రామపంచాయతీ గాను వివిధ రకాల అయినా 50 పనులను చేయించడం జరిగిందని తెలిపారు, ఆ పనులకు గాను 48,14,492 రూపాయల మొత్తాన్ని ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ఈ పంచాయతీ లో మొత్తం 382 జాబ్ కార్డు లు ఉన్నట్లు వాటిలో 278 జాబ్ కార్డు లు మాత్రమే యాక్టివ్ గా ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఐదు కుటుంబాలకు మాత్రమే100 రోజులు పని కల్పించినట్లు. మిగిలినవారికి 100 రోజులు పని కల్పించలేదు అని తెలిపారు. చనిపోయిన ముగ్గురు వ్యక్తుల పేర్లు మీద బిల్లులు చెల్లింపును గుర్తించినట్లు తెలిపారు. గ్రామసభలో ప్రజలు గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీలో జరిగిన అవకతవకలను ఏంత వరకు రికవరీ చేశారు అని అధికారులు నిలదీశారు. ఈ సంవత్సరంలో కొంతమంది కూలీలు ఇంకా మాకు బిల్లులు రాలేదని అడిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి లక్ష్మీదేవి, ఏపీఓ తులసి ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ హరి, తిమ్మాపురం సర్పంచ్ ఓబులమ్మ, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలి

### -- జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ

### బాధ్యతాయుతమైన ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

అనంతపురం న్యూ టౌన్, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, మనకు లభించిన గొప్ప అధికారమే ఓటు హక్కు అని పేర్కొన్నారు. దేశాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, అందుకే ప్రతి ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. "నేటి ఓటే -- రేపటి మన భవిష్యత్తు" అని పేర్కొంటూ, బాధ్యతాయుతమైన ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె అన్నారు. తదనంతరం జిల్లా ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బందితో కలిసి జడ్పీ ఛైర్పర్సన్ ఓటర్ల ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి. శివ శంకర్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నీలకంఠాపురంలో వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం..

మడకశిర రూరల్ న్యూస్:వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నీలకంఠాపురం దేవస్థానముల ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా చదువుల తల్లి సరస్వతీ దేవికి అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం చిన్నారులతో పలకలపై అక్షరాలు దిద్దించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సంగీతం కళలు మరియు జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ మాత పుట్టినరోజైన వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాల్గొని సరస్వతి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



## కోలాహలంగా మంత్రి, యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### - భారీ కేక్ కట్ చేసిన అనంతపురము రూరల్ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టిడిపి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ పిల్లిగుండ్ల కాలనీలో టిడిపి నాయకులు, కార్యకర్తల కోలాహలం నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టిడిపి రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు కట్ చేసి.... హ్యాపీ బర్త్డే నారా లోకేష్ అంటూ... నాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి... తండ్రి అడుగుజాడల్లో.. నడుస్తూ... మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. యువ టిడిపి నాయకులు, కార్యకర్తలకు. భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు.

# వైఎస్ఆర్సీపీ సంస్థాగతంగా బలోపేతం వైపు అడుగులు

**అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆరు క్లస్టర్లు ఏర్పాటు**

**ప్రతి క్లస్టర్‌కు ఇన్‌చార్జ్, పరిశీలకుల నియామకం**

**85 సచివాలయాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లు**

**వైసీపీ పార్టీ కమిటీ, అనుబంధ కమిటీల ఏర్పాటుకు చర్యలు**

**జాబితా విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు అనంత, పరిశీలకులు నరేష్‌రెడ్డి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :దవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌కు ఒక పరిశీలకుడు, ఒక ఇన్‌చార్జ్‌ను నియమిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు నరేష్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 85 సచివాయాలను కలిపి ఆరు క్లస్టర్లు చేశారు. ఒకటో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కొండ్రెడ్డి ఓబిరెడ్డి, పరిశీలకుడిగా గౌస్ బేగ్.. రెండో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా లక్ష్మన్న, పరిశీలకుడిగా ఏకేఎస్ ఫయాజ్.. మూడో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కాగజ్‌ఘర్ రిజ్వాన్, పరిశీలకుడిగా ఆలమూరు శ్రీనివాసరెడ్డి.. నాలుగో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కోనా రాజారెడ్డి, పరిశీలకుడిగా లింగాల రమేష్.. ఐదో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా గోగుల రాధాకృష్ణ, పరిశీలకుడిగా వీరా రామకృష్ణారెడ్డి.. ఆరో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా మహమ్మద్ వసీం, పరిశీలకుడిగా పి.రాజశేఖర్ యాదవ్‌లను నియమించారు. వీరితో పాటు మొత్తం 85 సచివాయాలకు గాను రెండు, మూడు సచివాలయాలకు ఒక ఇన్‌చార్జ్ చొప్పున పక్క సచివాలయం పరిధిలో ఉన్న 42 మంది నాయకులను నియమించారు. సచివాలయ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాల కమిటీల నియామకాల కోసం ఈ క్లస్టర్లను నియమించినట్లు అనంత వెంకటరామిరెడ్డి, నరేష్‌రెడ్డి పేర్కొన్నారు.

## అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. వసంత పంచమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ కటాక్షంతో విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.విద్యార్థులలో జ్ఞానాన్ని, క్రమశిక్షణను పెంపొందించడంలో వసంత పంచమి వంటి పర్వదినాలు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఏఓ నరసింహారావు, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఏపీ రైతు సంఘం డైరీ, పత్రికను ఆవిష్కరించిన జిల్లా వ్యవసాయ అధికారి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ రైతు సంఘం 2026 సంవత్సర డైరీ, రైతు లోకం పత్రికలను జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి , రాష్ట్ర కౌలు రైతు సంఘం ఏ.కాటమయ్య,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు పంటల సాగులో మెలుకువలు, ఆధునిక పరిజ్ఞానం, మార్కెట్ ఎలా చేసుకోవాలని అంశాలపై రైతు సంఘం రూపొందించిన డైరీ, రైతు లోకం పత్రికలో ఎంతో విలువైన సమాచారం ఉందని, ఇది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి రామకృష్ణ, అర్గనైజింగ్ కార్యదర్శి పి.వన్నారెడ్డి,రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్ష కార్యదర్శులు వి.టి.రామాంజనేయులు, నీళ్ల పాల రామకృష్ణ రైతు జిల్లా నాయకులు వెంకటరాముడు,రైతు సంఘం జిల్లా నాయకులు మధు యాదవ్,శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

### ఓటు అమ్ము కోకు.. చేటు తెచ్చుకోకు




నల్లమాడ, మేజర్ న్యూస్ : ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు అమ్ముకోకు చేటుతెచ్చుకొని ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమాజంలో ఓటు ఎంతో ప్రాముఖ్యమని, 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు తమ ఓటు పొందే విధంగా గ్రామస్థాయిలో బూత్ లెవెల్ ఓటర్ అధికారులు వద్ద పేర్లు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని తాసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఓటు వేయడం మరచిపోతే నిన్నునీవు మరిచిన ట్టేనని.. ఓటు హక్కు కాకుండా అది మన బాధ్యత కూడా అని. ఓటుకు నోటు సమాజానికి చేటు అని, ఓట్లు అమ్మకు రాదు కొనుక్కోరాదని, ఐదు సంవత్సరాల ఓటు నూరు సంవత్సరాల మన భవిష్యత్తు అని, ఓటు లేని మనిషి రక్షణ లేని మనిషిని.. బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనదని, ఓటు అనేది ప్రతి పౌరుడు హక్కుని, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటుకు ఉన్న శక్తి ప్రపంచాన్ని మార్చే శక్తిగా ఉంటుందని, బలమైన దేశాన్ని సృష్టించేది మన ఓటు అని అన్నారు. ఓటు హక్కు వినియోగిద్దాం మన ఉనికిని తెలియజేద్దాం. వక్తలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగానే స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో సిబ్బంది ప్రజలతో మమేకమై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కేజీబీవీ విద్యార్థులచే ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గజ్జల శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి, మండల విద్యాశాఖఅధికారి సురేష్ బాబు, కేజీబీవీ ఎస్ఓ లక్ష్మి, ఆర్ఐ తరుణ్, వీఆర్వోలు గంగాద్రి, జగన్మోహన్రెడ్డి, తబ్రేజ్,లోకేష్, మురళి,జిలాన్, శిరీష, బాబు, సుబ్బరాజ్, బి ఎల్ వోలు కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు నాటు తుపాకులు స్వాధీనం

### కేసు నమోదు



కదిరి, మేజర్ న్యూస్: జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి కి అందిన సమాచారం మేరకు కదిరి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆదేశాలతో గురువారం కదిరి నియోజకవర్గం లోని బత్రేపల్లి దగ్గర ఉన్న కుర్లి బీట్ లోని మల్లెలమ్మపాయి ప్రదేశంలో ముగ్గురు మన్యం రగ వేటగాళ్లను అరెస్టు చేసినట్లు మురళి ఇన్ఛార్జ ఎఫ?స? నరసింహమూర్తి, కదిరి ఎఫ?స? రామేశ్వరమ్మ , పెద్దన్న వారిపల్లె ఎఫ్ బి ఓ శ్రీనివాసులు, కాలసముద్రం బీట్ రాజేశ్వరి, ఎదురుదోన బీట్ శ్రీరాములు, చామల గొంది బీట్ ఆఫీసర్ రేణుకలు తెలిపారు. పట్టుబడిన వారిలో గువ్వలచెరువుకు చెందిన సయ్యద్ సుబహాన్, సైఫ్, కడపకు చెందిన సయ్యద్ సాదిక్, బత్రేపల్లి కి చెందిన మల్లికార్జున ఉన్నారని, గువ్వల చెరువు చెందిన ఇస్మాయిల్, గంగినేరు సుబ్బరాయుడులు తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. ముద్దాయిల నుంచి మూడు నాటు తుపాకులు, 25 బుల్లెట్లు, రెండు సురకత్తులు, రెండు నెంబర్లు గిర్ లైట్లు, మూడు బైక్ అయినా సీట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముద్దా యిలను కదిరి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్కు తరలించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో ని దొడగట్ట గ్రామానికి చెందిన ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన దేవినేని ధర్మతేజ కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిరుపమానమైన ధైర్య సాహసాలను, దేశం పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఆయన పుట్టిన రోజును పరాక్రమ్ దివాస్ గా జరుపుకుంటున్నట్లు వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, ఉక్కిసుల గోపాల్, సామాజిక కార్యకర్త లెనిన్ బాబు, ముండాస్ ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కవిత హోటల్ కన్సల్టెన్సీ కార్యాలయంలో యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. భారత ప్రభుత్వం ఆయన జయంతి రోజును పరాక్రమ్ దివాస్ (శౌర్య దినోత్సవం)గా నిర్వహిస్తోందని తెలిపారు. నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అనే నినాదంతో భారత జాతీయ సైన్యాన్ని బలోపేతం చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడినట్లు వారు కొనియాడారు. ఒక వ్యక్తి ఒక ఆశయం కోసం మరణించవచ్చు, కానీ ఆ ఆశయం అతని మరణం తర్వాత వేల మందిలో పుడుతోందని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిడి చంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు పోసా రాము, సాయి సుందర్, బెస్త రామన్న, ఆటో కృష్ణ పాల్గొన్నారు

## ఏపీటీఎఫ్ 1938 ఉరవకొండ నూతన మండల శాఖ ఎన్నిక



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ 1938 ఉరవకొండ నూతన మండల శాఖ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. నూతనంగా ఎంపికైన ఏపీటీఎఫ్ 1938 నూతన మండల శాఖ ప్రతినిధుల వివరాలను రాష్ట్ర ప్రతినిధులు శుక్రవారం వెల్లడించారు. ఏపీటీఎఫ్ 1938 మండల శాఖ అధ్యక్షులుగా తలారి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎం ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు న్యాయమైన ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని కొత్తగా ఎంపికైన మండల శాఖ ప్రతినిధులు తెలిపారు. ఏపీటీఎఫ్ 1938 మండల శాఖలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర శాఖ ప్రతినిధులకు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 నాయకులు బి హనుమప్ప, సాకే భాస్కర్, ఎస్ కిషోర్, చింతా మనోహర్, కె దాదా ఖలందర్, సింగాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం నిరుపమానమని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, అనంత పార్లమెంట్ పార్టీ జిల్లా కార్యదర్శి దేవకీదేవి,మండల కార్యదర్శి జంగిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, నాయకులు కండక్టర్ తిమ్మప్ప, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, రామాంజనేయులు, ఎర్రగుంట్ల వెంకటేశులు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి లోకేష్ జన్మదిన పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచాలన్న నిబద్ధతతో మంత్రి లోకేష్ చేస్తున్న కృషి కొనియాడారు. నిబద్ధత, గొప్ప సంకల్పం కలిగిన నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, వెల్లుల వాసుదేవుడు, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, నిమ్మల ప్రసాద్, శంకర సుదర్శన, వడ్డే లాలూ స్వామి, కలందర్, అనిల్, మనీ చౌదరి, కుమారస్వామి, శంకర్ నాయక్, రాజశేఖర్, గురు స్వామి, ఆటో శీనా, ప్రభాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


## ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..

**నేతాజీ ఆశయ సాధనకు పునరంకితమవుతాం.. ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి..**

**సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానాలను మంత్రి నారా లోకేష్ అమలు చేయాలి..**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్: దేశం గర్వించే స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు పునరంకితమవుతామని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి అన్నారు. శుక్రవారం నేతాజీ 130 జయంతి సందర్భంగా అనంతపురం కొవ్వూరు నగర్ లోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థుల నడుమ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు పాపిరెడ్డి పల్లి పృథ్వి ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లి పృథ్వి మాట్లాడుతూ.. భారతదేశ స్వతంత్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన నేతాజీ ఆశయ సాధన కోసం ఏ ఐ ఎస్ బి ఆవిర్భవించిందన్నారు. విద్యార్థులలో దేశభక్తిని నింపి వారి హక్కులను సాధించే దిశగా ఏ ఐ ఎస్ బి కృషి చేస్తుందన్నారు. నేతాజీ పుట్టినరోజు పుట్టిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానాలను అమలు చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ఏర్పాటు చేసి దేశభక్తిని పెంపొందించాలని సూచించారు. యువ గళం పాదయాత్రలో విద్యార్థులకు నిరుద్యోగులకు నారా లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.నేతాజీ బాటలో పయనించి ప్రతి విద్యార్థి దేశం కోసం పాటుపడాలని పాపిరెడ్డి పల్లి పృథ్వి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దిళ్ళ నాగరాజు,మాధాపురం అనిల్, బాపూజీ, మరియు మానసిక వికలాంగుల పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమంలో అన్నదానం..

**-- మానవత్వాన్ని చాటుకున్న ప్రిన్సిపల్ నారాయణరెడ్డి.**



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి తన కుమార్తె శ్రీనిక పుట్టినరోజు సందర్భంగా మడకశిర మండలం ఆమిదాల గొంది గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న దాదాపు24మంది వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు స్వీట్లు పంచిపెట్టి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా వెంకటేశ్వర వృద్ధాశ్రమ నిర్వాహకుడు తిమ్మారెడ్డి మరియు ఆశ్రమంలోని వృద్ధులు అన్నదానం చేసిన దాతలకు హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ యువ నాయకుడు ఊరు వాకిలి సురేష్ నాయుడు , ఆయన తనయుడు త్రినోద్ చౌదరి. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద, ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కోసి పంచిపెట్టారు. సురేష్ నాయుడు, తనయుడు త్రినోద్ చౌదరి,అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంజిత్ టీడీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తన సేవా కార్యక్రమాలు చేపట్టామని, ప్రతి ఏడాది ఆయన జన్మదినానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినానికి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి లకు, పుట్టపర్తి నియోజకవర్గంలో శివ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా పుట్టపర్తి ప్రశాంతి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన వందలాదిమంది పాల్గొన్నారు అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాల ద్వారా నారా లోకేష్ జన్మదినాన్ని జరుపుకోవడం అభినందనీయమని పలువురు వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్, రామాంజనేయులు, ఆవుల సుబ్రహ్మణ్యం, వెంకటరాముడు, అంబులెన్స్ రమేష్ ,ఉమాపతి యాదవ్, ఒంటిపి లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, శంకర్ నాయుడు, ఆటో యూనియన్ నాయకుడు మారుతి, బీడుపల్లి శివ,టిడిపి నాయకులు సురేష్ నాయుడు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తక్షణమే పిఆర్సి నియమించి, ఐఆర్ ప్రకటించాలి

**ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్ల గడుస్తోందని, ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలు, జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించలేదని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీటీఎఫ్ 1938 ఉరవకొండ మండల సభ్యత నమోదును శుక్రవారం ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య పాల్గొని మాట్లాడారు. 2023 జూలై 1 నాటికి అమలు కావలసిన నూతన పిఆర్సి నేటికీ కమిషన్ నియామకం జరగలేదన్నారు. గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అంశం పరిష్కారానికి నోచుకోలేదని వాపోయారు. విద్యాబోధనలో బోధనేతర కార్యక్రమాలు అభ్యసనకు ఆటంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఆ శాస్త్రీయ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే కార్యక్రమం ఉండిపోయిందని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయుల వేలాది కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు నేటికీ పెండింగ్ బకాయిలుగానే మిగిలిపోయినట్లు తెలిపారు. 2003 డీఎస్సీ ఉద్యోగ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ వర్తింపజేసే కేంద్ర మెమో నెంబర్ 53 దేశంలో చాలా రాష్ట్రాల్లో అమలు జరుగుతున్నా ఏపీలో మాత్రం అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఏపీటీఎఫ్ 19 38 నాయకులు బి హనుమప్ప, సాకే భాస్కర్, ఎస్ కిషోర్, చింతా మనోహర్, కె దాదా కలందర్, సింగాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్పత్రి వద్ద అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బీసీ యువజన సంఘం రాయలసీమ అధ్యక్షులు, తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని ప్రార్థించామన్నారు. ఆంధ్రప్రదేశ్?లో నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రాప్తాడు, కనగానపల్లి మేజర్ న్యూస్ :నియోజకవర్గం లోని కనగానపల్లి మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఎంపీటీసీ భాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీటీసీ భాస్కర్ మాట్లాడుతూ తెదేపా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి పాఠశాలలో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు నియోజకవర్గం లో ఎమ్మెల్యే పరిటాల సునీత సారధ్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు తండ్రి తనయులు అహర్నిశల సమిస్తున్నారని ఈ సందర్భంగా వారి జన్మదిన సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నా మని ఆయన అన్నారు .అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వీధి విక్రయదారులకు ఆర్థిక భరోసా

**మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్**

**92 మందికి రూ.14.85 లక్షల రుణాలు**

**- 3 క్రెడిట్ కార్డుల పంపిణీ**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం 'ఒక కుటుంబం – – ఒక వ్యాపార వేత్త' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం పి.ఎం. స్వానిధి పథకం కింద వీధి విక్రయదారులకు ఋణాలు, క్రెడిట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పురపాలక సంఘం పరిధిలోని 92 మంది వీధి విక్రయదారులకు రూ.14,85,000/– మేర ఋణాలను, అలాగే ముగ్గురికి క్రెడిట్ కార్డులను చైర్మన్ గౌతమి సోమశేఖర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, వీధి విక్రయదారులు, కళ్యాణదుర్గం పరిధిలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆరవ వార్షికోత్సవ వేడుకలు..

**విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రి పంపిణీ**

**భవిష్యత్ తరాలకు చదువు తరగని ఆస్తి....**

**మండల విద్యాధికారి ఎస్ నాగరాజు**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: లేపాక్షి మండలం ఎన?స?ర్ ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్య అధికారులైన ఎస్.నాగరాజు, కే కులాయప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీసీ గిరి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్.నాగరాజు మాట్లాడుతూ.. భారతదేశం గర్వించదగ్గ గొప్ప గురువు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తిగా ఎంతో మంది గురువులు నిరంతరం స్మరించుకుంటున్నారని విద్యార్థులలో చదువు బలమైన ఆయుధమని విద్యార్థులు తమ విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని భవిష్యత్తు తరాలకు చదువు తరగని ఆస్తి అని ఆయన తెలిపారు. రాబోయే పదవ తరగతి లో పరీక్షలలో విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని మండలంలోని నంబర్ వన్ పాఠశాలగా ఎన?స?ర్ జడ్పీ హైస్కూల్ ఉండాలని ఆయన తెలుపుతూ అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వారు విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని అందించడం అశ్శనీయమని భవిష్యత్తులో సమస్త మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వరప్రసాద్ ఏఎస్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం అలీ సాహెబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లు కే మహేంద్ర ఎస్ నవనీ, మై భారత్ వాలంటీర్ సాకే రాణి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు శిరీష ,కే.దివ్య తేజ, కుమార్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 21 నాటికి బయో మైనింగ్ సైట్ సుందరమైన గ్రీన్ స్పేస్ పార్క్‌గా అభివృద్ధి చేయాలి..

**బయో మైనింగ్ సైట్ నందలి వేస్ట్ డిస్పోజల్ మార్చి 10 నాటికి పూర్తి చేసి మున్సిపల్ కార్పొరేషన్ కి అప్పచెప్పాలి**

**ఆర్డీఎఫ్ రీ ప్రాసెసింగ్ ఆలస్యం వలన జనవరిలో లెగసీ వేస్ట్ పూర్తి స్థాయిలో చెత్తను తొలగించ లేకపోయాం..**

**రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : బయో మైనింగ్ సైట్ లో మార్చి 10 నాటికి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీని పూర్తి చేయాలనీ, డంపింగ్ యార్డు స్థానే మార్చి 21న మంచి పచ్చదనం ఉండేలా గ్రీన్ స్పేస్? పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న బయోమైనింగ్ సైట్ ను రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, మున్సిపల్ కమిషనర్ బాల స్వామి, ఈఈ పబ్లిక్ హెల్త్ ఆది నారాయణ, మున్సిపల్ ఈఈ షాకీర్, తదితర అధికారులు, జిగ్మా కంపెనీ ప్రతినిధులు తయారులతో కలిసి పరిశీలించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అనంతపురము ప్రజల చిరకాల వాంఛ అయిన డంపింగ్ యార్డ్ చెత్త తొలగింపు అనేది మార్చి నెల 21 నాటికి నెరవేరనున్నది అని స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ ఉన్నటువంటి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీ సకాలంలో పూర్తి చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి తాను వచ్చానని తెలిపారు. జిగ్మా కంపెనీ ప్రతినిధులకు సూచిస్తూ మార్చి 10 నాటికి పూర్తి స్థాయిలో బయో మైనింగ్ లెగసీ వేస్ట్ క్లియర్ చేసి, సదరు స్థలాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగించాలని, ఆ స్థానంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పచ్చదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 21న మూడవ శనివారం సదరు బయో మైనింగ్ సైట్ లో సుందరమైన గ్రీన్ స్పేస్ పార్క్‌గా తయారు చేసి ప్రారంభించుకుందామని, ముఖ్యమంత్రి సమయం అనుకూలం ఉంటే వారు కూడా హాజరయ్యేలా కోరతామని అన్నారు. ఆర్డీఎఫ్ తొలగింపులో జాప్యం నుండి మనం జనవరి నెల ఆఖరికి చెత్త తొలగింపు పూర్తి చేసుకోలేక పోతున్నామన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మళ్ళీ చెత్త అనేది పేరుకోకుండా ఒక వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్?ని శాశ్వతంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్? పరిధిలో ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. కొత్తగా వచ్చే ఫ్రెష్ చెత్తను ప్రాసెసింగ్ కొరకు పక్కనే 2.14 ఎకరాల స్థలం కేటాయించామని, దాని ప్రహరీ గోడ నిర్మాణం రేపటి నుండి చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అనంతపురము వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి, రాష్ట్ర మునిసిపల్ శాఖామంత్రి ఈ కార్యక్రమ అమలుకు ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి పాటు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి డంపింగ్ యార్డ్?లో ఉన్నటువంటి లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసేటటువంటి బాధ్యతను తీసుకొని కోట్లాది రూపాయలు వెచ్చించి బయోమైనింగ్ యాక్టివిటీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బయో మైనింగ్ యాక్టివిటీ నందు 90 లక్షల టన్నుల వేస్ట్ ను ప్రాసెసింగ్ చేయగా, అందులో సుమారు 54 లక్షల టన్నుల ప్రాసెస్డ్ చెత్తను 65 శాతం నుండి 75 శాతం పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకు వారు కట్టుబడి ఉన్నారని, రాష్ట్రంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనేక గొప్ప గొప్ప కంపెనీలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా చేపడుతున్నామని పేర్కొన్నారు.

## రైతులకు అధిక దిగుబడులు సాధించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాలు



తాడిపత్రి, మేజర్ న్యూస్: రైతులకు అధిక దిగుబడులు సాధించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో తాడిపత్రి మండలం పరిధిలోని దిగువపల్లి, చింతలపల్లి గ్రామాలలో శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. శాస్త్రవేత్త డా. జి శశికళ రైతులకు అందజేసిన నంద్యాల రకం ఎన్.బి.ఈ.జి –1469 పప్పు సెనగ రకం పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రకం సెనగ విత్తనాలు 8 నుండి10 క్వింటాల వరకు దిగుబడి ఇస్తాయని రైతులకు తెలిపారు. అలాగే చీడపీడలను తట్టుకొని, యాంత్రికరణకు అనుకూలమైనది అని తెలిపారు.అనంతరం రైతులకు సాగులో మెళకువలను,ప్రయోగాలు, పంటల సంరక్షణ పై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చందన, అను గాయత్రి, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మరియు దిగువపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టిడిపి అనుబంధ కమిటీ అధ్యక్షులకు సన్మానం....



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల టిడిపి అనుబంధ కమిటీ అధ్యక్షులు గా నియమితులైన నాయకులకు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు . స్థానిక ఎన్టీఆర్ విగ్రహం ముందు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే కాలంలో మరిన్ని పదవులు అధిరోయించాలని వారు ఆకాంక్షించారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలిగా నాగమణి, బీసీ సెల్ అధ్యక్షునిగా కంచి సముద్రం మంజునాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నరసింహమూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షునిగా హనుమంతప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షుని నిజాముద్దీన్, తెలుగు యువత అధ్యక్షునిగా నరసింహమూర్తిని ఎన్నుకోవడం జరిగిందఅని కన్వీనర్ అభిలాష్, ఇతర నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి ఆనంద్ కుమార్, గోవిందు, డిష్ మంజు, నాయన పల్లి శేఖర్, సతీష్, నాగ రాజు, గలిబిపల్లి శివశంకర్, హోటల్ బసవరాజు, అనిల్ పాల్గొన్నారు.

# ఆంధ్రపై విదర్భ ఆధిపత్యం..

**రెండవ రోజు 228 పరుగులకే కుప్పకూలిన ఆంధ్ర జట్టు..**









**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** ఆర్డిటి అనంత క్రీడా గ్రామం వేదికగా జరుగుతున్న ఆంధ్ర వర్సెస్ విదర్భ రంజీ మ్యాచ్ లో ఆంధ్ర జట్టుపై విదర్భ జట్టు ఆధిపత్యం చలాయిస్తోంది. విదర్భ జట్టు ఓవర్ నైట్ స్కోర్ 267/7 పరుగులతో ప్రారంభించగా 295 పరుగులకు ఆల్ అవుట్ అయింది. విదర్భ జట్టులో రాథోడ్ 115 పరుగులు అత్యధిక స్కోర్ చేశాడు. ఆంధ్ర బౌలర్ కేవస?న్ రాజు 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన ఆంధ్ర జట్టు రెండవ రోజు ఆటో ముగిసే సమయానికి 228 ఆల్ అవుట్ అయింది. బీసీసీఐ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓఙ, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్, ఏసీ ఏ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఆర్ వి సి హెచ్ ప్రసాద్, ఏసీఏ జీఎం శివకుమార్, వెనూ మేనేజర్ వంశీ తదితరులు మ్యాచ్ ను పర్యవేక్షించారు.

# రాష్ట్ర అభివృద్ధి ఐటి శాఖ మంత్రితోనే సాధ్యం

**- లేపాక్షి నాయకులు...**



లేపాక్షి మేజర్ న్యూస్:- మండల కేంద్రమైన లేపాక్షిలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా టిడిపి నాయకులు మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలలు అర్పించారు, ఆ తర్వాత కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు , నాయకులు మాట్లాడుతూ ఇవ్వగలం పాదయాత్ర లో ప్రజల మన్ననలు పొంది టిడిపి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు, రాష్ట్రానికి పెట్టుబడులలో తెచ్చే విషయంలో తీవ్ర కృషి చేస్తున్నారని తెలిపారు, ఆంధ్రప్రదేశ్ ఐటీ హబ్బుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీ శాఖ మంత్రి కూడా ఎనలేని కృషి చేస్తున్నారన్నారు, విద్యారంగంలో మరిన్ని మార్పులు తెచ్చి యువతకు రాబోయే కాలంలో మరిన్ని అవకాశాలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కొన్ని ఆడారు , నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప, నాయనపల్లి శేఖర్, గలిబిపల్లి శివశంకర్, షణ్ముఖవలి, పెట్రోల్ బంక్ ప్రభాకర్ రెడ్డి, మూర్తి, అంగడి అంజి, కోడి పల్లి నాగరాజు, మారుతి ప్రసాద్, డిష్ మంజు, గోవిందు, అనిల్, శివానంద, సతీష్, కొత్తపల్లి నాగరాజు, సిటీ ఆంజనేయులు, శ్రీరాముప్ప,మండల తెలుగు యువత అధ్యక్షుడు నరసింహమూర్తి, మంజు, బాబా, తదితరులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు - ఆరోగ్యం ముద్దు

**విద్యతోనే విద్యార్థుల భవితవ్యం..**






**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** మాదక ద్రవ్యాలు నిర్మూలనపై పోలీస్ శాఖ,ఈగల్ టీం ఆధ్వరంలో హిందూపురం పట్టణ పురవీధుల గుండా విద్యార్థులచే శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సద్భావన సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్, కేవిల్ రోడ్,పరిగి రోడ్డు మీదుగా కంచికామాక్షి కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు,విద్యతోనే విద్యార్థులభవిష్యత్ అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. యువతకు, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా స్వయానా జిల్లా ఎస్పీనే ఆటో వాహనాలకు పోస్టర్లు అతికించారు,ఈ సందర్భంగా జరిగిన డ్రగ్స్ అవగాహన సదస్సులో మాదక ద్రవ్యాల అనార్థాలపై పాటలు రూపేనా, ఎల?డి పై చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో డ్రగ్స్ వాడకం పట్ల ప్రజల అనారోగ్యాల పాలు చేస్తుందని ప్రధానంగా యువత తన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు.ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలని ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మనుషులను హాని కలిగించే మత్తు పదార్థాల పట్ల పోలీస్ శాఖ గట్టి నిఘా వేసిందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లు అలవర్చుకొని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి మహేష్ ,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మానసిక వైద్య నిపుణులు జీవన, సిఐలు,ఎస్సైలు, పోలీసులు, కళాశాలల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామి బ్రహ్మోత్సవాలకు రూ.50వేలు విరాళం ఇచ్చిన.. సంగప్ప



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టాభిరామ్ స్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో జరగనున్న ఈ సేవా కార్యక్రమానికి వివేకానంద స్కూల్ యాజమాన్యం, సభ్యులు సంగప్ప, మారుతి, నరసింహ చారి బ్రహ్మోత్సవాలకు 50 వేల రూపాయలు విరాళం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ప్రజా వేదికలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు బృందం, ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో, గత 15 రోజుల నుండి బ్రహ్మోత్సవాలకు ఎంతో పటిష్టాత్మకంగా భక్తి భావంతో భక్తాదులకు సేవనందించడానికి స్వామివారి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా దాతలు గుర్తించి పట్టణంలో ఎన్నడు లేని విధంగా పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు జరగడానికి శక్తిని వంచనీయ లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి పని చేయడంతో దాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో స్థానిక ఎంజీఎం ప్రాంగణంలో ఉన్నటువంటి భవిత కేంద్రంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాస్ రావు, బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు భవిత కేంద్రంలో ఉన్న పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుతూ, భవిత కేంద్రానికి ప్లేయింగ్ మెటీరియల్, విద్యాసామాగ్రి మరియు వాటర్ డ్రం స్లేట్స్ డొనేట్ చేయడం జరిగింది . అలాగే ముందు ముందుకు భవిత కేంద్రానికి అవసరమైనటువంటి అన్ని రకాల సహాయ సహకారాలు మేము అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏహెచ్ గంగప్ప, టీడీపీ నాయకులు సునీల్, ఫాజిల్, పవన్, భవిత కేంద్రం ఐఆర్పిలు లలిత నందిని ఆయా గంగ రత్నమ్మ మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ అడుగు జాడల్లో నడుస్తాం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి వేడుకనిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి రాష్ట్ర ఆరెకటిక కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ రావు మాజీ కన్వీనర్ కేశవరెడ్డి మరియు వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం మరియు విద్యా ప్రమాణాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడిచి ఆయన లక్ష్యాన్ని నెరవేర్చడానికి నియోజకవర్గ కట్టుబడి ఉందని పేర్కొన్నారు ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి చిరంజీవులు. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ. యువ నాయకులు ఈశ్వర్ రెడ్డి, శివకృష్ణ,రమేష్ మరియు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## దళిత జనాభా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- ఎల్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచి పరిపాలిస్తున్న ప్రభుత్వాలు కుట్ర పూర్వతంగా రాజకీయ రంగంలో దళితులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలుచేయకపోవడం వలన దళితులను రాజకీయంగా అణిచివేశారని, , రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి దళితుల పట్ల చిత్త శుద్ధి ఉంటే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత ప్రజలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలని ఎల్?ర్ పిఎస్ రా ష్ట్ర అధ్యక్షులు మందల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ పరిధిలోను మేమంతో మా వాటా అంత ఇవ్వలని మండిపడ్డారు . లేని పక్షంలో ఉద్యమాలకు సిద్ధం అవుతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాకే మారెన్న, చెన్నమల్ల, యువనాయకులు కొత్తూరు మోహన్,బి. రాజు, రూపేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మారెమ్మ, పెద్దమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన మారెమ్మ, పెద్దమ్మ దేవాలయాల్లో 11వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శుక్రవారం ఉదయాన్నే దేవాలయాల్లో ప్రత్యేకంగా అలంకరించి చండీ హోమాలు ,రుద్ర హోమాలు వేద పండితులచే నిర్వహించారు అనంతరం ఉదయం నుండే ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తాదులో ప్రజలు పాల్గొని అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు.

-ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ విజయకుమారి పెద్దమ్మ మారమ్మ దేవాలయాల్లో తాసిల్దార్ విజయకుమారి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తహసిల్దార్ విజయకుమారికి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- రోగులకు పండ్లు, బ్రెడ్లు, మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ, అన్నదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు 43వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. హ్యాపీ బర్త్ డే నారా లోకేష్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు, మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, మాజీ కన్వీనర్లు పిల్లల వేణుగోపాల్ సూర్యనారాయణ హనుమంతు చౌదరి, మాజీ జడ్పిటిసి కుల్లాయప్ప, వాల్మీకి సాధికారిక సారథి కందుల ఓబుళపతి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహా చౌదరి, హిందూపురం పార్లమెంట్ మహిళా కార్యదర్శి వడ్డే సరళ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకాంత్, రాజా రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాలి నరసింహులు, మల్లన్న, ఆచారి సూర్యనారాయణ, ఉమా పతి, బచ్చలన్న, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# దగ్గు మందు కరువు..

**కనికరం లేకుండా బయట మందులు తెచ్చుకోండని సలహా**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం**

**పర్యవేక్షించని అధికార యంత్రాంగం**

**నిద్రవస్థలో అధికారులు**

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో చిన్నారులకు దగ్గు మందు కరువైన దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. వీటికి తోడు ప్రస్తుతం చలి తీవ్రత కారణంగా పెద్ద ఎత్తున ఊపిరితిత్తులలో కఫం పేరుకుపోయి పెద్ద ఎత్తున రోగులు ఆసుపత్రిలో చేరుతున్నారు. వారికి అందించేందుకు కనీసం మందులు లేవనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో అత్యంత దారుణమైన పరిస్థితి నెలకొని ఉన్న కూటమి ప్రభుత్వ నేతలు మాత్రం ప్రగల్ బాలు పలుకుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కనీస అవగాహన లేకపోవడం ఆసుపత్రిలో అసలు ఏమి ఉన్నాయో తెలియలేని దౌర్భాగ్యమైన అధికార యంత్రాంగం ఉండడంతో పరిస్థితి రోజురోజుకు తీవ్రతరంగా మారుతోంది.

**దగ్గు మందు కరువైంది....**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు సంబంధించి కనీసం దగ్గు మందు అందుబాటులో లేదని ఇంగిత జ్ఞానం అవగాహన లేని అధికార యంత్రాంగం ఉండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. నగర శివారు ప్రాంతానికి చెందిన నెలల చిన్నారికి తీవ్రమైన జ్వరం దగ్గు రావడంతో ఆ చిన్నారిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి శుక్రవారం సాయంత్రం తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారికి వైద్య పరీక్షల అనంతరం ఇక్కడ దగ్గు మందు జలుబు మందు అందుబాటులో లేవని భయట నుంచి తెచ్చుకోవాలని ఉచిత సలహాను అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉన్న దౌర్భాగ్యమైన పరిస్థితికి తమ వద్ద డబ్బులు లేవని బయటకొనే స్తోమత కూడా లేదని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇలాంటి ఘటనలు అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్న అధికారులలో మాత్రం ఏ మాత్రం చలనం ఉండడం లేదు.





**లోకల్ పర్చేస్ ఉత్తుత్తి వ్యవహారం..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో మందులను కొనుగోలు చేసేందుకు ప్రతినెల తమ్మిది లక్షలకు పైబడి బిల్లులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఉన్నతాధికారులు ఫార్మసీ అధికార యంత్రాంగం కేవలం బిల్లులతో వ్యవహారాన్ని చక్కబెడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపిన ఇక్కడి అధికారులు మాత్రం ఎలాంటి తప్పిదం జరగలేదని పూర్తిస్థాయిలో స్టాక్ ఉందని తప్పుడు నివేదికలను సమర్పించుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. వీరి దౌర్భాగ్యమైన వ్యవహారంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి వచ్చే రోగులకు తిప్పలు మాత్రం తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం వైద్యంపై పూర్తి నిర్లక్ష్యం చేస్తుందని విషయానికి సంబంధించి ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది..

**పర్యవేక్షణ గాలికి వదిలేసారు..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల తీరు కేవలం తమ క్యాబిన్లలో సేద తీరడం తప్ప పర్యవేక్షించిన దాఖలాలు ఏమాత్రం కనిపించడం లేదు. కనీసం విధులలో కూడా ఉండలేని సిబ్బంది పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్న రోగుల సహాయకులే తమ రోగులను ఆయా వార్డులకు తరలించుకుని తీసుకు వెళుతున్న ఇక్కడి అధికారులలో మాత్రం ఎక్కడా చలనం కనిపించడం లేదు. కేవలం చుట్టపు చూపు వ్యవహారంతో ఉదయం రావడం మధ్యాహ్నం వెళ్లిపోవడం రాత్రిళ్ళు కనీస పర్యవేక్షించిన దాఖలాలు ఏమాత్రం కనిపించడం లేదు. రెసిడెన్షియల్ గా ఉండాల్సిన వైద్యాధికారులు నాలుగు తర్వాత పూర్తిగా విధులను మరిచిపోయి వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వారి తీరు మారితే తప్ప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం మరింత దిగజారిపోయే పరిస్థితి నెలకొంది.

## కూడేరులో ఘనంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

**తెదేపా మండల కమిటీ ఆధ్వర్యంలో..**

కూడేరు మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని కలగళ్ల రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన తెలుగుదేశం పార్టీ జెండా కట్ట దగ్గర తెలుగుదేశం పార్టీ యువ గళం రథసారథి, తెలుగుదేశం పార్టీ జాతీయప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం పునస్కరించుకొని కూడేరులో భారీ కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మురళి, ప్రధాన కార్యదర్శి శివయ్య,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువ గళం రథసారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుక లువిద్యాశాఖ మంత్రి అయిన తర్వాత విద్యలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని. ప్రభుత్వ పాఠశాలల యందు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐటీ శాఖ మంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి విదేశాల నుంచి అనేక కంపెనీలను తీసుకురావడం మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు అని సంతోషాన్ని తెలియజేస్తూ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేయడం జరిగింది. కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నారా లోకేష్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ, బాటా వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, కుమార్ గౌడ్, అంకె ఎర్రి స్వామి, ముట్టాల అక్కలప్ప, అరవకూరు పుట్టా నరేష్, ఎద్దుల సుధాకర్ నాయుడు, కడదరకుంట వడ్డే తిమ్మప్ప, చిన్న ఈశ్వరయ్య, గండి రామాంజనేయులు, డీలర్ శివ నాయక్, పేరు డీలర్ శివ, దేవరాజు, కుమ్మర సుబ్రహ్మణ్యం, మండల వ్యాప్తంగా ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



## కాలవ భరత్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: కాలవ ఫౌండేషన్ చైర్మెన్, టీడీపీ యువనాయకుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలెక్ట్రానిక్ మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం రాయదుర్గం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రజారోగ్యం, క్రీడలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సుమారు 800 మంది యువత, విద్యార్థులతో కలిసి స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి సీతారామాంజినేయ కళ్యాణ మండపం వరకు 2కే రన్ నిర్వహించారు. అక్కడే ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థుల్లో ప్రేరణ, ఆశావహ దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించే క్రమంలో స్థానిక తేరు బజార్ లో ఉన్న శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 పాఠశాలల విద్యార్థులు 180 ప్రాజెక్టులను ప్రదర్శించి, తమ ప్రతిభను చాటుకున్నారు. మంచి ప్రాజెక్టులు తయారు చేసిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి , కాలవ భరత్ సతీమణి డాక్టర్ నిర్మల, టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పురుషోత్తం, టంకశాల హనుమంతు, బండి భారతి, కౌన్సిలర్ ప్రశాంతి, ఎంఈఓ2 వెంకటరమేష్, అగ్రహారం కిరణ్, వేణు, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.